teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 352 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 25 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు

మొదటి సంవత్సరంలో 60.01 శాతం ఉత్తీర్ణత

ద్వితీయ సంవత్సరంలో 64.19 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత

రీ కౌంటింగ్, రీ వాల్యూయేషన్ కు ఈ నెల 25 నుండి మే 2 వరకు అవకాశం

2






## ఎన్నికల కోడ్‌లోనూ ఏరులై పారుతోన్న మద్యం

### అడ్డగోలుగా అక్రమ మద్యం రవాణా

కళ్ళప్పగించి చూస్తున్న ఎక్సైజ్, పోలీస్ శాఖలు

ఆటోలు, బైక్ లతో అక్రమ దందా

ఎనీటైం ఎటిఎంలా మద్యం అమ్మకాలు

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.. కానీ, తెలంగాణలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యథేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి గల్లీల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా

మిగతా 2 లో



## దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు కలసి వెళ్దాం

కట్టిన అద్భుతమేంటో చూపిస్తామని కేసీఆర్ కు రేవంత్ సవాల్

అసెంబ్లీకి రమ్మంటే రాకుండా కేసీఆర్ టీవీలో చర్చలు

కేసీఆర్ తీరుపై మండిపడ్డ సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీకి రమ్మంటే రాకుండా టీవీ చర్చల్లో కేసీఆర్ గంటలు గంటలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. లక్ష కోట్లు పెట్టిన కాళేస్వరం కూలిపోయిందన్నారు. దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు కలసి వెళదాం ఆయన కట్టిన అద్భుతమేంటో చూపిస్తామని రావాలని సవాల్ చేశారు. వరంగల్ లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహింగసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో

మిగతా 2 లో

## బీఆర్ఎస్ పార్టీ మారనున్న ఎమ్మెల్యేల పేర్లు నేను చెబుతా



కాంగ్రెస్ నుండి మారనున్న ఎమ్మెల్యేల పేర్లు నువ్వు చెప్పు కేసీఆర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్

.. వివరాలు 2లో

## బిడ్డ ప్రేమతో బీజేపీపై అక్కసు

### కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): బిడ్డ ప్రేమతో బీజేపీపై అక్కసు కేసీఆర్ వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌ల మండిపాటు. బీఆరెస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణలో బీజేపీకి గ్రౌండ్ లేదంటూ, ఢిల్లీ లిక్కర్ కేసు అంతా ఫేక్ అని, అది ప్రధాని నరేంద్ర మోదీ సృష్టించిన కేసు అని చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌లు ఘాటుగా స్పందించారు. బుధవారం వారు

మిగతా 2 లో

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తాం

### బస్‌యాత్రలో భాగంగా బుధవారం మిర్యాలగూడలో కెసిఆర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బలం ఇస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి హామీలను అమలు చేయిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బస్‌యాత్రలో భాగంగా బుధవారం మిర్యాలగూడలో మాట్లాడారు.

ఈ సందర్భంగా యన మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తమంటున్నరు. కేసీఆర్‌ను తీసుకుపోయి చర్లపల్లి జైలులో వేస్తమంటరు. జైళ్లకు తోకమట్టకు కేసీఆర్ భయపడుతడా అట్ల భయపడితే తెలంగాణ వచ్చేదా.. 15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణను తెచ్చాం. ఈ రోజు నిన్ను జైలులో వేస్తాం. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం. నీ గుడ్లుపీకి గోలీలు ఆడుతం ఇదా ఓ ముఖ్యమంత్రి

మిగతా 2 లో






## దేశ అత్యున్నత న్యాయస్థానంలో కీలక పిటీషన్లు

ఓటింగ్ యంత్రాల్లో ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ ఫై పిటీషన్లు

కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సుప్రీం ఆదేశాలను జారీ

మధ్యాహ్నం 2 గంటల్లోగా సమాధానాలను ఇవ్వాలని ఆదేశాలు

.. వివరాలు 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ రిజర్వేషన్ ఖారురుపై సంధిగ్దం

రిజర్వేషన్‌ను ఖరారు చేయాల్సిందిగా బీసీ కమిషన్‌కు, ప్రభుత్వానికీ ఈసీ లేఖలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు బీసీ రిజర్వేషన్ ఖారురు కావాల్సి ఉంది. బీసీ కమిషన్ రిపోర్టు తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై విధాన నిర్ణయం తీసుకోనున్నది. తొలుత గ్రామ

మిగతా 2 లో

## బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే ఉంది

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటైతే కేసీఆర్ కూతురు జైల్లో ఉండేదా

బీజేపీకి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా?

మోడీకి మేలు చేసేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు

నామినేషన్ సందర్భంగా రోడ్ షోలో కేటీఆర్ వాఖ్యలు



.. వివరాలు 2లో



## విపత్తు మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ సదస్సు

న్యూఢిల్లీలో ప్రారంభమైన 6వ ఎడిషన్

.. వివరాలు 2లో

## ఎన్నికల కోడ్ లోనూ ఏరులై పారుతోన్న మద్యం

**మొదటి పేజీ తరువాయి**

ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..? నగరంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చార్మినార్, చత్రినాక, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు, కూల్ డ్రింక్ షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ.20నుండి రూ. 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలో రాష్ట్రంలో అన్ని బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ పుణ్యమా అని బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీంతో యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దీగుతున్నారని.. బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇలా నగరంలోని బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు. మరోవైపు ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోకపోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తున్నమాట. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్థం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతు న్నారు. అదే అదునుగా భావించిన రాజకీయ నాయకులు మద్యం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లకు గాలం వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు సజావుగా జరగాలంటే బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మారనున్న ఎమ్మెల్యేల పేర్లు నేను చెబుతా

(తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): పార్టీ మారుతామన్న ఎమ్మెల్యేల పేర్లు నేను చెబుతా, నీవు చెప్పు కేసీఆర్ కి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్.

బీఆరెస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఓ ప్రైవేట్ టీవీ ఛానెల్ డిబేట్‌లో చెప్పినట్లుగా బీఆరెస్ 8 నుంచి 12 ఎంపీ సీట్లు గెలిస్తే నా మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలను సైతం వెంకట్‌రెడ్డి తిప్పికొట్టారు. కాంగ్రెస్‌లోకి వస్తామన్న 25 మంది బీఆరెస్ ఎమ్మెల్యేల పేర్లు నేను చెబుతానని, మరి కాంగ్రెస్ నుంచి బీఆరెస్‌లో వస్తామన్న 25మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లు కేసీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 12 ఎంపీ సీట్లు గెలుస్తోందని కోమటిరెడ్డి ధీమా వ్య కేసీఆర్ మాటలన్ని ఆయన పార్టీని కాపాడుకునేందుకు. ఆ పార్టీ నేతల వలసలను ఆపేందుకు చేసిన డాంభికాలేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా అర్భకులు కాదని, అర్జునులై అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడి గెలిచామన్నారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులకు నిధులివ్వకుండా అన్యాయం చేసిన కేసీఆర్‌కు ఈ జిల్లా ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ మాయ మాటలకు కాలం చెల్లిందని, పార్టీని కాపాడుకునేందుకు బస్సు యాత్ర కాదు..మోకాళ్ల యాత్ర చేసినా పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్‌కు ఒక్క సీటు రాదన్నారు.

## బిడ్డ ప్రేమతో బీజేపీపై అక్కసు

**మొదటి పేజీ తరువాయి**

వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి గ్రౌండ్ లేదని, పార్లమెంటు ఎన్నికల్లో మాకు ఒక్క సీటు రాదన్న కేసీఆర్ బీజేపీ అభ్యర్థి చేతిలో కామారెడ్డిలో ఎట్లా ఓడిపోయారో మర్చిపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు కక్షతో ప్రధాని మోదీ తమపై కక్ష కట్టి తన కూతురును లిక్కర్ కేసులో ఇరికించారంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు మోకాలుకు బోడిగుండుకు ముడిపెట్టినట్లుగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి వరుస వలసలతో కేసీఆర్ ఫ్రస్టేషన్‌లో ఉన్నారన్నారు. అవినీతి, కుటుంబ పాలన అలవి కాని హామీల విషయంలో బీఆరెస్, కాంగ్రెస రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని విమర్శించారు. సికింద్రాబాద్ బీఆరెస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ తనకు మంచి మిత్రుడని, ఆయనను బీఆరెస్ బలవంతంగా తనపై పోటీకి దించారని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ మెజార్టీ సీట్లు గెలవబోతుందని, పార్లమెంటు ఎన్నికల అనంతరం బీఆరెస్ ఉనికి కోల్పోతుందన్నారు. కేంద్రంలో మరోసారి ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలో రాబోతుందన్నారు. రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్ మాట్లాడుతూ టైటానిక్ షిప్ లా కుప్పకూలిన బీఆరెస్ పార్టీని కేసీఆర్ బ్రతికించుకునే ప్రయత్నంలో అనేక అబద్దాలు మాట్లాడుతున్నారని, ప్రజలు ఆయన మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో బీఆరెస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్ అని, ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. బీఆరెస్ పార్టీ వాళ్లు చేసిన పాపాలకే ప్రజలు గత ఎన్నికల్లో శిక్షించారని, అందుకే పార్టీ నేతలతో పాటు కేడర్ కూడా పార్టీని వీడుతున్నారన్నారు. లిక్కర్ కేసుపై కేసీఆర్ వ్యాఖ్యలు అసంబద్ధంగా రాజ్యాంగ సంస్థలు, కోర్టులను తప్పుపట్టే విధంగా ఉన్నాయని, బెయిల్ బీజేపీ ఇస్తుందా అని ప్రశ్నించారు. బిడ్డ మీద ప్రేమతో బీజేపీపై అక్కసు వెళ్లగక్కుతున్నారని, లిక్కర్ కేసులో ఉన్నావాళ్లే లొంగిపోయి నిజాలు బయటపెడుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. కేసీఆర్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుందని, ఆయన హోల్ సేల్ గా పార్టీ పిరాయింపులు ప్రోత్సహించి, మంత్రి పదవులిచ్చి దిగజారుడు రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ ఏ ప్రభుత్వాన్ని కూలదోయదని, 8 సీట్లు ఉన్న బీజేపీ అధికారంలోకి వచ్చేది ఎలా సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈసారి బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆరెస్ 17 స్థానాల్లో డిపాజిట్లు దక్కించుకుంటే గగనమని, ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదని, అన్ని పార్టీల కంటే బీజేపీ ఎక్కువ గెలవబోతుందని, లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

## దేశ అత్యున్నత న్యాయస్థానంలో కీలక పిటీషన్లు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): రెండో విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ గడువు సమీపించింది. ఈ నెల 26వ తేదీన దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 89 స్థానాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీనికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే తొలి విడత పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. మలి విడతలో అస్సాం, బిహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్‌లల్లో శుక్రవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ఆరంభమౌతుంది. ఈ పరిస్థితుల్లో దేశ అత్యున్నత న్యాయస్థానంలో కీలక పిటీషన్లు బుధవారం విచారణకు వచ్చాయి. పోలింగ్ సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో ప్రింట్ అయ్యే ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ కు సంబంధించిన పిటీషన్లు అవి. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ ప్రతినిధులు, ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త అరుణ్ కుమార్ అగర్వాల్ వేర్వేరుగా ఈ పిటీషన్లు వేశారు. ఇప్పుడు కొనసాగుతున్న వీవీప్యాట్ లెక్కింపు ప్రక్రియలో మార్పులు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఈ దిశగా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలను జారీ చేయాలని వారు అభ్యర్థించారు. ప్రతి ఈవీఎంలో కూడా ర్యాండమ్‌గా తీసిన అయిదు వీవీప్యాట్ స్లిప్పులకు బదులుగా- అన్నింటినీ లెక్కించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాకంర్ దత్తాతో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఆ పిటీషన్లపై విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నోటీసులను జారీ చేసింది. మొత్తం వీవీప్యాట్‌ల లెక్కింపుపై తమ అభిప్రాయాలను తెలియజేయాలంటూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను సూచించింది. అయిదు ప్రశ్నలను సంధించింది. వీటికి ఈ మధ్యాహ్నం 2 గంటల్లోగా సమాధానాలను ఇవ్వాలని ఆదేశించింది.

## విపత్తు మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ సదస్సు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): విపత్తు తట్టుకునే మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ సదస్సు 6వ ఎడిషన్ న్యూఢిల్లీలో ప్రారంభమైంది. విపత్తు తట్టుకునే మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ 6వ ఎడిషన్ న్యూఢిల్లీలో బుధవారం ప్రారంభమైంది. మరియు గురువారం వరకు కొనసాగుతుంది. మెరుగైన రేపటి కోసం నిలకడగా ఉండే మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. విపత్తులను తట్టుకునే మౌలిక సదుపాయాలపై 6వ అంతర్జాతీయ సదస్సులో వీడియో సందేశం ద్వారా ప్రసంగిస్తూ, విపత్తులను తరచుగా ద్రవ్య పరంగా కొలుస్తున్నప్పటికీ, వాటి నిజమైన టోల్ వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజాల ద్వారా అనుభూతి చెందుతుందని ప్రధాని మోదీ హైలైట్ చేశారు. కొత్త అవస్థాపన ప్రాజెక్టులు మరియు విపత్తు అనంతర పునర్నిర్మాణ ప్రయత్నాలు రెండింటిలోనూ స్థితిస్థాపకతను చేర్చాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విపత్తుల ప్రభావం సరిహద్దులు దాటిన ప్రపంచంలో, దేశాల మధ్య సామూహిక స్థితిస్థాపకత అవసరమని ప్రధాని మోదీ కోరారు.

# దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు కలసి వెళ్దాం

**మొదటి పేజీ తరువాయి**

లోపాలపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణ రెండో రాజధానిగా వరంగల్**

రేవంత్ నోటి వెంట తెలంగాణ రెండో రాజధాని ప్రస్తావన వచ్చింది. తెలంగాణకు వరంగల్ రెండో రాజధానిగా అన్ని అర్హతలున్నాయని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని లోక్ సభ ఎన్నికల్లోనూ మరోసారి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇండ్రస్ట్రియల్ కారిడార్ ను తీసుకు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తమదేనని



అన్నారు.

**వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం**

వానలొస్తే వరంగల్ చిన్న సముద్రంలా మారిపోతుందన్నారు. వరంగల్ ను అందమైన నగరంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఎయిర్ పోర్టు కూడా నిర్మిస్తామని ప్రకటించారు. ఆ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. వరంగల్ పట్టణాన్ని పీడిస్తున్న చెత్త సమస్యకు పరిష్కారం చూపుతామని కూడా ఆయన మాట ఇచ్చారు. ఇక్కడే కూర్చుని సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

**కల్వకుంట్ల కుటుంబం పీడ విరగడ అయింది**

గత పదేళ్లుగా కల్వకుంట్ల కుటుంబం దోచుకుతినిందన్నారు. మామా అల్లుళ్లకు ఇంకా అధికార మత్తు దిగినట్లు లేదని అన్నారు. తెలంగాణను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం పీడ విరగడయిందని రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం పోయిందని కొంత మంది తోక తెగిన బల్లుల్లా ఎగిరెగిరి పడుతున్నరని విమర్శించారు. కేసీఆర్ చచ్చిన పాము అని ఎంత కొట్టిన వేస్ట్ అని తేల్చి చెప్పారు.

బీజేపీ, మోదీపైనా రేవంత్ విమర్శలు వరంగల్ కు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కాజీ పేట కోచ్ ఫ్యాక్టరీని కూడా పక్క రాష్ట్రాలకు తరలించుకుపోయారని విమర్శించారు. ఎన్నో పోరాటాలు చేస్తే కానీ గిరిజన యూనివర్శిటీని మంజూరు చేయలేదన్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ పేరుతో మోసం చేశారని చేనేతపై జీఎస్టీ వేసి చేనేతలపై బారం మోపారన్నారు. రైతు వ్యతిరేకత ప్రభుత్వం అయిన మోదీ సర్కార్ కు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ రిజర్వేషన్ ఖారురుపై సంధిగ్ధం

**మొదటి పేజీ తరువాయి**

పంచాయతీ ఎన్నికలు ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. కానీ ఈ ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా బీసీ రిజర్వేషన్ ఖరారు కావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా ప్రాథమిక స్థాయిలో కసరత్తు మొదలుపెట్టింది. సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా స్థానిక సంస్థలకు బీసీ రిజర్వేషన్లకు ఒకే పాలసీ అమలు కావాలి. రాష్ట్ర బీసీ కమిషన్ ఈ రిజర్వేషన్‌ను ఖరారు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత క్లారిటీ రానున్నది. రిజర్వేషన్ ఫార్ములా ఖరారు కాకుండా ఎన్నికలు నిర్వహించే అవకాశమే లేకపోవడంతో ఇది అనివార్యంగా మారింది. రిజర్వేషన్‌ను ఖరారు చేయాల్సిందిగా అటు స్టేట్ బీసీ కమిషన్‌కు, ఇటు ప్రభుత్వానికీ ఎలక్షన్ కమిషన్ లేఖలు రాసింది. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రభుత్వం ఖరారు చేసే నిర్ణయానికి అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై స్టేట్ ఎలక్షన్ కమిషన్ షెడ్యూలు రూపొందించనున్నది. అయితే ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాల్సి వచ్చినా మౌలిక సౌకర్యాల విషయంలో తేడాల్లేకుండా ఎలక్షన్ కమిషన్ ప్రాథమిక కసరత్తు మొదలుపెట్టింది. బ్యాలట్ పేపర్ల ద్వారా నిర్వహించాల్సి ఉన్నందున రాష్ట్రంలో మొత్తం ఎన్ని పోలింగ్ కేంద్రాలు అవసరం ఎన్ని బ్యాలట్ పేపర్లు (అంచనాగా) అవసరం.. వాటికి వాడాల్సిన బ్యాలట్ బాక్సులు జిల్లా కేంద్రాలకు తరలించాల్సిన రోడ్ మ్యాప్ బాక్సులపై అంటించాల్సిన స్టిక్కర్లు ఇలాంటివాటి ప్రాసెస్ మొదలైంది. స్వయంగా ముఖ్యమంత్రే స్థానిక సంస్థల ఎన్నికలు జూన్‌లో రావచ్చన్న సంకేతం ఇవ్వడంతో ఏర్పాట్లపై కమిషన్ దృష్టి పెట్టింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు షెడ్యూలు ప్రకారం జనవరిలోనే జరగాల్సి ఉన్నది. కానీ గతేడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత ఇప్పుడు జరగనున్న పార్లమెంటు ఎలక్షన్స్‌తో ఆ ప్రక్రియ వాయిదా పడింది. కానీ గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్ల పదవీకాలం కంప్లీట్ కావడంతో ప్రస్తుత స్పెషల్ ఆఫీసర్ల పాలన అమలవుతున్నది. వీలైనంత తొందరగా ఎన్నికలు నిర్వహించడం అనివార్యమైంది. జూన్‌లో నిర్వహించనున్నట్లు సూచనప్రాయంగా సీఎం సంకేతాలు ఇవ్వడంతో గ్రామ పంచాయతీల బీసీ రిజర్వేషన్ ప్రాసెస్‌ను కొలిక్కి తీసుకురావడం ఒక షరతుగా మారింది. పంచాయతీ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. వీటి గడువు ఈ ఏడాది డిసెంబరుతో ముగుస్తున్నది. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించి పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. జూలై రెండో వారంకల్లా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను కంప్లీట్ చేసి సంక్షేమంపై ఫోకస్ పెట్టాలనుకుంటున్నది. గత పంచాయతీ ఎన్నికల్లో (2019 జనవరి) అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోగా కాంగ్రెస్ సెకండ్ ప్లేస్‌లో ఉంది. మొత్తం 12,765 పంచాయతీల్లో 7,774 చోట్ల, 446 మంది జెడ్పీటీసీలు, 3,556 మంది ఎంపీటీసీలు బీఆర్ఎస్ మద్దతుతో గెలిచారు. ఆ తర్వాతి స్థానం కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన వారిదే.

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వచ్చి హామీలను అమలు చేయిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడాల్సిన భాషా. మిమ్మల్ని పండపెట్టి తొక్కుతం ఇదే భాషనా.. ఓ ముఖ్యమంత్రి నుంచి ఆశించేది ఇదేనా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాషా**

15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించిన వ్యక్తి 10 సంవత్సరాలు తెలంగాణను ప్రజలను కులం, మతం, వర్గమనే బేధం లేకుండా అన్నివర్గాల ప్రజలను బ్రహ్మాండంగా చేసిన వ్యక్తిని పట్టుకొని నీ గుడ్లు పీకుతా నీ పేగులు మెడలో వేసుకుంటా. నిన్ను జైలులో వేస్తా ఇదా మాట్లాడాల్సిన భాషా. ప్రజలు ఆలోచన చేయాలి. అన్నీ అబద్ధాలు చెబుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి బోగస్ మాటలు చెబుతూ ఇచ్చిన హామీలను ఎగవెట్టి ఆరు హామీలకు పంగనామం పెట్టి ఈ రోజులు చేతులు ఎత్తేసి అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నరు. ఎంత మంచిగ నీరు వస్తుండే నాగార్జున సాగర్‌లో. ఎంత బ్రహ్మాండంగా పండుతుండే. మాకు చాలా సంతోషంగా ఉంటుండే. 18 పంటలు పండించాం సాగర్ కింద. చివరి భూములకు కూడా నీళ్లు ఇచ్చాం. కృష్ణలో నీళ్లు తక్కువైనా కాళేశ్వరం నీళ్లు తెచ్చి మూసీ నదిలో వేసి ఉదయసముద్రానికి తీసుకువచ్చి పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌కి కలపాలి. శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజలకు కరువు ఉండకూడదని ప్రణాళికలు రూపొందించాం. కానీ, ఇవాళ అన్నీ బంద్.

**కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తామంటున్నరు**

కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తాం అంటున్నరు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుణ్యమా అని మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆయనను గౌరవించాలని ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తులో హిమాలయమంత అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్‌లో పెడితే మొన్న జయంతి రోజున ముఖ్యమంత్రి మంత్రులు ఎవరూ పోలేదు. ఆ మహనీయుడికి ఒక్క దండ వేయలేదు. గేట్లకు తాళం వేశారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు దిక్కుమాలిన ప్రభుత్వం అంటూ తిట్టుకుంటూ వెళ్లారు. ఇవన్నీ అడ్డగోలు మాటలు, నిందలు అవనసరమైన కథలు చెబుతున్నరు తప్ప న్యాయం చేసే పరిస్థితి లేదు. ఇవాళ ప్రజలకు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల పక్షాన గట్టిగా కొట్లాడేటటువంటి పంచాయితీ పెద్ద కావాలి. ఆ పంచాయితీ పెద్ద ఎవరు కేసీఆరేనా? బీఆర్ఎస్ పార్టీయేనా? నిన్ననే అన్ని విషయాలు చెప్పాను. తప్పకుండా మళ్లీ మన రాజ్యమే వస్తది. అందులో అనుమానం లేదు. ఎవడూ ఆపలేడు. బ్రహ్మాండంగా తెలంగాణ మనం కలగన్న బంగారు తెలంగాణ అయ్యేదాక మనం అద్భుతంగా తీసుకుపోవాలి' అన్నారు.

**ఈ ప్రేమను జీవితాంతం మరిచిపోలేను**

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బలం ఇస్తే అది తెలంగాణ ప్రజల బలం అవుతుంది. తెలంగాణ ప్రజల శక్తి అవుతుంది. మీ తరఫున ప్రభుత్వం మెడలు వంచగలుగుతం. ఇవాళ మీరు చూపించిన ప్రేమ, పలికిన స్వాగతం నా జన్మలో మరిచిపోను. ఇంత అద్భుతంగా ఏర్పాట్లు చేసినందుకు సంతోషం. కానీ, మే 13వ తేదీ వరకు ఇదే ఉత్సాహం కొనసాగించి పార్లమెంట్ ఎన్నికల్లో కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలి. పది పన్నెండు ఎంపీలు గెలిస్తే తెలంగాణలో భూమి ఆకాశం ఒకటి చేసినంత పోరాటం చేస్తానని మనవి చేస్తున్నా. మీరు ఇచ్చే బలంతోనే కేసీఆర్, బీఆర్ఎస్ పోరాటం చేయగలుగుతుంది. న్యాయం చేయగలగుతరు. న్యాయం చేయగలుగుతరు. ఈ కాంగ్రెస్ మెడలు వంచగలుగుతరు. రైతులకు న్యాయం జరుగుతుంది. కరెంటు సక్కగ వస్తది. కాబట్టి దయచేసి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అందరినీ కోరుతున్నానన్నారు.

## బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే ఉంది

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే ఉందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. 2014, 2019 ఎన్నికల్లో కూడా బీజేపీని అడ్డుకున్నది బీఆర్ఎస్ మాత్రమే అని స్పష్టం చేశారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ఈటల రాజేందర్, బండి సంజయ్, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ లీడర్లు అందరిని ఓడించింది బీఆర్ఎస్ మాత్రమే. బీజేపీని ఓడించే దమ్ము లేని కాంగ్రెస్‌కు ఓటు వేసి వృథా చేయొద్దు. కొందరు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి అని ప్రచారం చేస్తున్నారు. నిజంగా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటైతే కేసీఆర్ కూతురు జైల్లో ఉండేదా.. తప్పుడు ప్రచారాలను మైనార్టీలు నమ్మవద్దు. బీజేపీని ఓడించే దమ్ము లేకనే రాహుల్ గాంధీ కేరళ నుంచి పోటీ చేస్తున్నాడు. మరోసారి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మొత్తం పథకాలను రేవంత్ రెడ్డి బంద్ పెడతడు. ఏమీ చేయకపోయినా సరే ఓట్లు వేశారంటూ అన్ని పథకాలను ఆపేస్తడు. కాంగ్రెస్ చెప్పిన అన్ని పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలె అని కేటీఆర్ చెప్పారు.

**బీజేపీకి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా?**

గత పదేళ్లలో హైదరాబాద్‌కు, తెలంగాణకు బీజేపీ ఏం చేసింది లేదు. ఉప్పల్, అంబర్‌పేట్‌లో పదేళ్లలో రెండు ప్లై ఓవర్లు కూడా కట్టలేకపోతున్నారు. మేము 36 ప్లై ఓవర్‌లు కడితే రెండు కూడా కట్ట చేతకాని బీజేపీకి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా? మోడీ వచ్చిన నాడు రూ. 400 సిలిండర్. ఇప్పుడు రూ. 1100. మోడీ వచ్చిన నాడు ముడి చమురు వంద డాలర్లకు బ్యారెల్. ఇప్పుడు ముడి చమురు బ్యారెల్ కు 84 డాలర్లు. మరి తగ్గాల్సిన ధరలు ఎందుకు తగ్గలేదు. రూ. 70 పెట్రోల్ రూ. 110 అయ్యింది. పప్పు, ఉప్పు, చింతపండు, బస్సు, రైలు అన్ని ధరలు పెంచిండు. అందుకే మోడీని ప్రజలందరూ ప్రియమైన ప్రధాని కాదు పిరమైన ప్రధాని అని అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

**కేసీఆర్ లేడు.. రాష్ట్రం ఆగమైందని చర్చ జరుగుతోంది**

కేసీఆర్ లేడు రాష్ట్రం ఆగమైందని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది. కేసీఆర్ నిన్న మొత్తం అనుమానాలకు సమాధానాలను వివరంగా చెప్పిండు. రేవంత్ బక్వాస్ ప్రచారాలను తిప్పి కొట్టిండు. మీరు 10 స్థానాలు ఇస్తే మళ్లీ రాష్ట్రంలో కేసీఆరే రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తది. మోడీ 400 సీట్లు అని బిల్డప్ ఇస్తున్నాడు. వాళ్లు పోటీ చేసేదే 420 సీట్లు. మోడీ గెలవడని అర్థమైంది కనుకనే ముస్లింల మీద ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఎన్డీఏ కూటమికి 200 దాటావు, ఇండియా కూటమి కి కూడా 150 సీట్లు దాటావు. అందుకే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు ఇస్తే వాళ్లే మనల్ని బతిమిలాడే పరిస్థితి వస్తదని తెలిపారు.

### మోడీకి మేలు చేసేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు

బడే భాయ్ మోడీకి మేలు చేసేందుకు చోటే భాయ్ రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థిని పెట్టిండు. రాష్ట్రంలో చాలా చోట్ల మోడీకి మేలు చేసేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టింది. రాహుల్ గాంధీ ఏమో చౌకిదార్ చోర్ హై అంటాడు. రేవంత్ రెడ్డి ఏమో మోడీ హమారా బడే భాయ్ అంటాడు. రాహుల్ గాంధీ ఏమో లిక్కర్ స్కాం ఏం లేదంటాడు. కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయమని అంటాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం కవితమ్మ అరెస్ట్ కరెక్టే అంటాడు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ కోసం పనిచేస్తుండా మోడీ కోసం పనిచేస్తుండా? అని ప్రశ్నించారు కేటీఆర్.

# విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెలువడ్డాయి. నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయంలో బుధవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓజా ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ చేశారు. మొదటి సంవత్సరంలో 60.01 శాతం ద్వితీయ సంవత్సరంలో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. 4,78,723 మంది విద్యార్థులు ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాశారు. ఇందులో జనరల్ విభాగం నుంచి 4,30,413 మంది వొకేషనల్ విభాగం నుంచి 48,310 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో జనరల్ విభాగం నుంచి 2,62,829 (61.06 శాతం) మంది, వొకేషనల్ విభాగం నుంచి 24,432 (50.57శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. ఇక సెకండ్ ఇయర్ పరీక్షలకు జనరల్, వొకేషనల్ విభాగాలు కలిపి 5,02,280 మంది విద్యార్థులు హాజరవ్వగా 3,22,432 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇవాళ సాయంత్రం 5 గంటల నుండి అన్ లైన్ లో మార్కులు డౌన్లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. రీ కౌంటీగ్, రీ వాల్యూయేషన్ చేసుకునే విద్యార్డులకు గురువారం (25) నుండి మే 2 వరకు అవకాశం కల్పించారు. మే 24 నుండి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు.

**బాలికలదే పై చేయి**

ఎప్పటిలాగే ఈసారి ఫలితాలలో కూడా బాలుర కంటే బాలికలే పై చేయి సాధించారు. ఫస్ట్ ఇయర్ లో 68.35 శాతం మంది బాలికలు పాసవ్వగా 51.50 శాతం మంది బాయ్స్ ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 72 .53 మంది బాలికలు పాస్ కాగా 56.10 మంది బాలురు ఉత్తీర్ణులయ్యారు.

**జిల్లాల వారీగా పాస్ పర్సెంటేజ్**

తెలంగాణ ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతంతో అగ్ర స్థానంలో ఉండగా, 34.81 శాతంతో కామారెడ్డి అట్టడుగున నిలిచింది.

రంగారెడ్డి 71.7 శాతం
మేడ్చల్ 71.58 శాతం
ములుగు 70.01 శాతం
ఖమ్మం 63.84
కరీంనగర్ 63.41
హన్మకొండ 62.41
హైదరాబాద్1 62.14
కొమరంభీమ్ ఆసిఫాబాద్ 61.55 శాతం
ఆదిలాబాద్ 61.05 శాతం
హైదరాబాద్ 2 59.06 శాతం
జయశంకర్ భూపాళపల్లి 58.61 శాతం
హైదరాబాద్ 3 58.52 శాతం
రాజన్న సిరిసిల్ల 57.79 శాతం
నల్గొండ 57.2 శాతం
భద్రాద్రి కొత్తగూడెం 56.39 శాతం
నిర్మల్ 56.05 శాతం
మహబూబాబాద్ 55.72 శాతం
సంగారెడ్డి 55.29 శాతం
జనగామ 55.18 శాతం
మహబూబ్ నగర్ 53.94 శాతం
జోగులాంబ గద్వాల్ 53.48 శాతం
వికారాబాద్ 53.11 శాతం
వనపర్తి 52.78 శాతం
వరంగల్ 51.94 శాతం
జగిత్యాల 51.69 శాతం
యాదాద్రి 51.04 శాతం
నిజామాబాద్ 49.95 శాతం
సూర్యాపేట 49.42 శాతం
సిద్దిపేట 48.77 శాతం
మెదక్ 47.18 శాతం
పెద్దపల్లి 46.31 శాతం
మంచిర్యాల 46.29 శాతం
నారాయణపేట 44.3 శాతం
కామారెడ్డి 34.81 శాతం

తీన్మార్
తెలుగు దినపత్రిక

## మారుతున్న తల్లిదండ్రుల ఆలోచనలు

దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సర్వీసులుగా పేరుగాంచిన సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల హవా పెరుగుతున్నది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్‌ఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షల్లో ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులే సింహ భాగం ఎంపికవుతున్న పరిస్థితిని తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు క్రమక్రమంగా మారుస్తున్నట్లు ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం సివిల్స్‌కు దక్షిణాది నుంచి ఎంపికయ్యే వారి శాతం పెరగడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. బుధవారం వెలువడిన సివిల్స్ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావడం మామూలు విషయం కాదు. దక్షిణాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ప్రతి ఏడాది సివిల్స్ ఛేదిస్తున్న విద్యార్థుల శాతం పెరగడం ఆశావహ పరిణామంగా చెప్పవచ్చు. తాజా సివిల్స్ విజేతల్లో వంద లోపు ర్యాంకుల్లో నలుగురు తెలుగువారు ఉండడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 60 మంది దాకా ర్యాంకులు సాధించడంతో సివిల్స్ పట్ల దక్షిణాది ప్రాంతాల మొగ్గ పెరుగుతోందని చెప్పడానికి సూచికగా భావించవచ్చు. ఇప్పటిదాకా ఉత్తరాది రాష్ట్రాలదే సివిల్స్‌లో అగ్రస్థానం. ఇప్పటికీ అగ్రస్థానమే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి, కర్నాటక నుంచి సివిల్స్ విజేతలు రోజురోజుకూ పెరగడం తల్లిదండ్రులు, విద్యార్థుల ఆలోచనల్లో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ప్రతి ఏటా యుపిఎస్‌సి ద్వారా సివిల్స్‌లో పరీక్షలు దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈ దఫా వెయ్యి దాకా ఉన్న పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షకు ఏడు లక్షల మంది వరకూ రాశారు. మూడు దశల వడపోతల ద్వారా ఈ పరీక్షను నిర్వహిస్తారు. ముందుగా ప్రిలిమ్స్ ఆ తర్వాత మెయిన్, చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి మూడింటి మెరిట్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షల్లో ఎంపికైన వారు ప్రజాసేవల రంగంలో కలెక్టర్లుగా, ఎస్పిలుగా, విదేశీ సేవల్లో ఉన్నతాధికారులుగా ప్రజాక్షేత్రంలో పని చేస్తారు. అయితే ఈ పరీక్షల్లో విజేతలు ఎక్కువగా ఉత్తరాది నుంచే రావడం ఆనవాయితీగా మారింది. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే భిన్న రకాల వాదనలు వినిపిస్తాయి. సివిల్స్‌లో ఎక్కువ మంది అధికారులున్న తొలి పది రాష్ట్రాల్లో ఉత్తరాది నుంచి ఎనిమిది రాష్ట్రాలు ఉంటే దక్షిణాది నుంచి కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయంటే ఇందులో సివిల్స్‌లో ఉత్తరాది పట్టు ఏమిటో చెప్పుతున్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే తొలి పది స్థానాల్లో అడుగు భాగంలో దక్షిణాది నుంచి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి అత్యధికంగా 652 మంది సివిల్స్ విజేతులు ఉండగా, ఆ తర్వాత 439తో మధ్యప్రదేశ్, 415తో మహారాష్ట్ర, 378తో పశ్చిమ బెంగాల్, 376తో తమిళనాడు, 342తో బీహార్, 313తో గుజరాత్, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరాం లాంటి కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 316 మంది ఐఎఎస్, ఐపిఎఎస్, ఐఎఫ్‌ఎస్‌లుగా ఎంపికై దేశవిదేశాల్లో సేవలందిస్తున్నారు. తొలి పది స్థానాల్లో ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చోటు దక్కలేదంటే ఈ పరీక్షలంటే మనకు అంతగా ఆసక్తి లేదని చెప్పుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని మాధోపట్టి అనే గ్రామం నుంచి 51 మంది ఇప్పటి దాకా సివిల్స్‌లో ఎంపిక కావడంతో ఆ గ్రామం ఐఎఎస్, ఐపిఎస్‌ల ఫ్యాక్టరీగా చెబుతున్నారు. ఉత్తరాదిలోని తొమ్మిది రాష్ట్రాలు, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలతో పోలిస్తే ఇప్పటివరకు సివిల్స్‌లో 80 శాతం మంది విజేతలు ఉత్తరాది నుంచే వస్తున్నారు. సివిల్స్‌కు ఎంపికై జీవితంలో స్థిరపడడం సుదీర్ఘ ప్రక్రియగా దక్షిణాది ప్రాంతాల వారు భావించడం మూలంగానే సివిల్స్ నుంచి ఎక్కువ మంది ఎంపిక కావడం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తరాదికంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు రంగంలో అత్యధిక వేతనాలు లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండడం కూడా సివిల్స్ పట్ల తెలుగు వారి అనాసక్తికి మరో ముఖ్యకారణంగా చెబుతున్నారు. దీనికి తోడు ఈ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే నిర్వహించడంతో జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరాది విద్యార్థులకు హిందీ భాష కూడా ఎక్కువ మంది సివిల్స్‌ను జయించడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. డిగ్రీ పూర్తి కాగానే త్వరగా ఉద్యోగం చూసుకుని, పెళ్ళి చేసుకుని తమ పిల్లలు సెటిల్ కావాలని తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అదే సివిల్స్‌లో విజేతలు కావాలంటే మూడు నుంచి నాలుగేళ్లు ఇంకా కాదంటే ఐదేళ్ళ వరకు కష్టపడితే తప్ప విజేతలు కాని పరిస్థితి ఉండడంతో దక్షిణాది వారు సివిల్స్‌లో వెనుకబడిపోతున్నారు. అయితే ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన అనిశ్చితితో ఆ ఉద్యోగాలు వదిలి సివిల్స్‌కు దృష్టి మళ్లడం మూలంగా దక్షిణాది హవా ఇప్పడే ప్రారంభమైందని చెప్పవచ్చు.

## ఇండియా టీమ్ కూటమి వంశీధర్ రెడ్డిని గెలిపించండి

**– మతోన్మాద కార్పొరేట్ బిజెపి ఓడించి దేశాన్ని రక్షించాలి**

**– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్**



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి ఆ విధానాలను అమలు చేస్తున్న బిజెపిని ఓడించాలని ఇండియా టీం కూటమి పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డిని గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కోరారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో బుధవారం ఉదయము హమాలి కార్మికుల దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు బిజెపి మోసపూరిత వాగ్దానాలు ప్రలోభాలకు గురి కాకుండా చైతన్యం ప్రదర్శించాలని సిఐటియు కోరుతున్నదని తెలిపారు. మతోన్మాద కార్పొరేట్ బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని ఆయన కోరారు. బిజెపి 10 సంవత్సరాల పాలనలో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నిర్లక్ష్యం చేసిందని నిత్యవసర వస్తువుల ధరలు నిరుద్యోగం వంటి కీలక సమస్యలను కార్మికులను ఇతర ప్రజానీకాన్ని చుట్టుముట్టాయని ఆయన అన్నారు. కనీస వేతనం 26,000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బ్రతకలేని స్థితి రోజుకు రూపాయలు 178 లు బిజెపి నిర్ణయించింది పెట్టుబడి దారుల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని ఈ కోడుల వలన కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోయారని సమ్మె హక్కు కాల రాయబడిందని ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పెంచేలా నిర్ణయించిందని ఆరోపించారు. రైల్వే రంగాన్ని ప్రైవేటీకరిస్తుందని 109 రూట్లను 151 ప్రైవేట్ రైళ్లకు అనుమతి ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు నెల్లూరు కురుమన్న, కోశాధికారి పెద్ద గొల్ల కురుమన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దుప్పటి శ్రీను, రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు లక్ష్మీ, పంతులు జంగిడి తిమ్మన్న, తోక లక్ష్మన్న జమ్మన్న ఎం. లక్ష్మన్న, నాగన్న, గిరి, కటికే లక్ష్మన్న, సంతోష్, బాలరాజు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ టికెట్ల కుంభకోణంపై ఉన్నతస్థాయి విచారణ చేయాలి

**– ఏఐవైఎఫ్**




ఆత్మకూర్, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల విక్రయాలలో జరుగుతున్న కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింతలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు గతంలో ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్లను నిర్వహించమని, టికెట్లు అమ్మకంలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఏప్రిల్ 25న ఉప్పల్ స్టేడియంలో సన్రైజర్స్ హైదరాబాద్-రాయల్ చాలెంజర్స్ మధ్య ఐపిఎల్ మ్యాచ్ జరగనుంది అన్నారు. గత శుక్రవారం హెచ్ సి ఏ బోర్డ్ మ్యాచ్ కోసం 36వేలటికెట్లను అమ్మ కానికి పెట్టిందన్నారు. అమ్మకానికి పెట్టిన నిమిషాల్లోనే టికెట్లు అయిపోయాయని ప్రకటించింది అన్నారు. 36వేల టికెట్లు నిమిషాల్లో ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. పలువురు క్రికెట్ ప్రేమికులు అవినీతి జరిగిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ దృష్టికి తెచ్చారన్నారు. అందువల్ల అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి దోషలను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు అనురాగ్, రోహిత్, మార్టిన్, చేతన్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా బొగ్గుల గట్టు సీతారామ చంద్ర స్వామి రథోత్సవం

**– వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి**

**– జై శ్రీ రామ్ నామస్మరణతో మార్మోగిన బొగ్గుల గట్టు**



యాచారం, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): యాచారం మండలం మాల్, నల్లవెల్లి బొగ్గుల గట్టు గుట్టలో సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజు నిర్వహించిన రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర గల సీతారామచంద్ర స్వామి దేవాలయం లో ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారిని భక్తులు, పట్టణ ప్రముఖులు ఉదయం నుండే దర్శించుకున్నారు. అలాగే రథంపై కొలువుదీరిన ఉత్సవ విగ్రహాలను కూడా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆధ్యాత్మిక వాతావరణంలో బొగ్గుల గట్టు సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తూ, బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమంను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ పాలకమండలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య మాట్లాడుతు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని, ఇట్టి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టవలసిన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా రథోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ప్రజా ప్రతినిథులు, మాజీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం ఉప్పరపల్లి స్టేజి సమీపంలో ఆటో ప్రయాణికులతో పాటు అదుపుతప్పి బోల్తా బోల్తాపడడంతో అదే సమయానికి మక్తల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివాహానికి వెళుతుండగా అదే సమయంలో రోడ్డు ప్రమాదాన్ని చూసి గమనించిన స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తన సొంత వాహనంలో గాయపడ్డ వారిని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం సంబంధిత డాక్టర్‌కు ఫోన్ చేసి వారికి తగిన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా పలువురుఎమ్మెల్యేకు ప్రశంసలు కురిపించారు.

## ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

**– పార్టీకి రాజీనామా చేసిన బాచుప్పల తాజా మాజీ సర్పంచ్**

**– కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటన**



రామన్నపేట, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మండలంలోని బాచ్చుప్పల గ్రామ పంచాయితీ తాజా మాజీ సర్పంచ్ బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి బుధవారం నాడు బీఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం నాడు తన అనుచరులతో కలిసి రామన్నపేటలో ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం సమక్షంలో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన కూనూరు





**– నూతన వధూవరులను ఆశీర్వదించిన కునూరు సాయికుమార్ గౌడ్**

రామన్నపేట, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): మండలంలోనీ బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కునూరు రాజు, కట్ట మెహన్ రెడ్డి, కునూరు బక్కులు, నేరేటి రమేష్, జెల్లా శ్రీనివాస్, కునూరు వెంకటేష్, బిఎన్ యాదవ్, గోగు శ్రీను, మేడి అంజి, ఎస్ కే మోహిన్, కొప్పుల శంకర్, శ్యాముల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



ఆత్మకూర్, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం నర్వ మాజీ సర్పంచ్ పిఎసిఎస్ నర్వ మండల మాజీ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పదవికి రాజీనామా చేశారు. బుధవారం రోజు మహబూబ్నగర్ బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో వారికి పార్టీ కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపు కోసం ఎంతగానో కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బరిగెల రమేశ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన బరిగెల రమేశ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. పేదవాడైన రమేశ్ మరణంతో అతని పిల్లలు అమ్మానాన్నలు లేని అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త పాల్వంచ హరికిషన్ తనతోపాటు తన చిన్ననాటి మిత్రుల సహకారంతో సేకరించిన మొత్తం రూ.12500/- బుధవారం రమేశ్ కూతురు, కుమారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ చిన్నారులకు మేమున్నామనే భరోసా కల్పించారు. ఇందుకు సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బొడ్డు భిక్షం, బొడ్డు శ్రీనివాస్, బావండ్లపల్లి సత్యం, నకిరెకంటి నర్సింహ, తిరుగుడు కృష్ణ, ఆకారపు నర్సింహ, పొట్లపల్లి శ్రీధర్, కొత్తమాసు శ్రీను, మిర్యాల ఆనంద్, నర్సింహాచారి, గంగయ్య, వుగ్గె రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 25 నుంచి రీవెరిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 24: తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫస్ట్ ఇయర్ లో 60.01 మంది ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాలలో ఈసారి కూడా బాలికలు పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి అగ్రస్థానంలో నిలవగా, సెకండియర్ ఫలితాల్లో ములుగు జిల్లా విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందకూడదని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. మే 24వ తేదీ నుంచి ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ హ్యాట్రిక్ ఖాయం

- వంశీచంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భారీ చేరికలు
- కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఉద్యమకారుడు మున్నూరు రవి
- కేంద్రంలో మార్పు పక్క అంటున్నారు ప్రజలు
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి
- పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి
- మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని,అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు, పాలమూరు అభివృద్ధి ఫోరమ్ చైర్మన్ మున్నూరు రవి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మరియు మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్నూరు రవి తో పాటు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేష్ పటేల్, శ్రీ శ్రీ, చంద్రకాంత్, సాయికృష్ణ, రంజిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధానకార్యదర్శి వినోద్, అసెంబ్లీ ఇంఛార్జి నూతి శ్రీకాంత్ గౌడ్, యువ నాయకులు మిథున్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# బాల భవన్‌కు పునర్వైభవం వచ్చేనా?

- తగ్గిపోతున్న పిల్లల నమోదు
- సౌకర్యాల లేమితో ఇబ్బందులు




హైదరాబాద్: భావి భారత పౌరులైన పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి. పేద పిల్లల్లో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు పలు వేదికలు అవసరం. వారిలో దాగున్న ప్రతిభకు సాన బెట్టేందుకే జవహర్ బాల భవన్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో జవహర్ బాలభవన్ డైరెక్టరేట్ నెలకొని ఉంది. అనేక సంవత్సరాలుగా కళకళలాడిన ఈ బాలభవన్ గత కొన్నేండ్లుగా క్రమ క్రమంగా తన విశిష్టతను కోల్పోతున్నది. గత, ప్రస్తుత పాలకుల ఉదాసీనత దీనికి శాపంగా మారింది. పేద పిల్లల మానసిక వికాసానికి ఇది ఎంతో ఉపయోగపడుతున్నా ఈ భవన్ నిర్వహణ కోసం నిధుల కేటాయించేందుకు ఆసక్తి చూపించకపోవడం, పూర్తి స్థాయి డైరెక్టర్‌ను కూడా నియమించకపోవడం, క్రమేణా నమోదు చేసుకుంటున్న పిల్లల సంఖ్య తగ్గిపోతున్నా%ౌ% ఇలాంటివేమి ప్రభుత్వానికి పట్టకపోవడంతో సౌకర్యాల లేమితో బాలభవన్ కొట్టుమిట్టాడుతున్నది.

1995 ప్రాంతంలో ఈ సెంటర్‌లో దాదాపు 3 వేల వరకు పిల్లల నమోదు ఉండేది. అది కాస్తా క్రమక్రమేణా తగ్గుతూ గత కొన్నేండ్లుగా వెయ్యి లోపునకు ఆ సంఖ్య పడిపోవడం పేద పిల్లలపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. గత పదేండ్లుగా జవహర్ బాలభవన్‌కు పూర్తి స్థాయి డైరెక్టర్‌ను కూడా నియమించకుండా ఇన్‌చార్జీలు, అదనపు బాధ్యతలతో సరిపెడుతూ వచ్చారు. దీంతో వారు కూడా పూర్తి స్థాయిలో బాలభవన్ కార్యక్రమాలపై దృష్టి సారించలేకపోతున్నారు. ఒక వైపు నిధులు ఇవ్వక, డైరెక్టర్‌నూ నియమించక, పదవీ విరమణ చేసిన వారి స్థానంలో కొత్త వారిని రిక్రూట్ చేయకుండా బాలభవన్‌కు ఆదరణ లేకుండా ప్రభుత్వాలే చేశాయనడంలో సందేహం లేదు. దీంతో కార్పొరేట్, ప్రయివేటు వికాస కేంద్రాల్లో తమ పిల్లలను చేర్పించే స్థోమత లేని తల్లిదండ్రులు.. ఇటు బాలభవన్‌లో చేర్పించలేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

గతంలో బాలభవన్‌లో భరతనాట్యం, కూచిపూడి, సైన్స్ ల్యాబ్, క్యారమ్స్, స్విమ్మింగ్, కరాటే, వీణ, మ్యూజిక్ తదితర అంశాలను బోధించేవారు. అయితే ఉపాధ్యాయుల కొరత కారణంగా తబల, కూచిపూడి, స్విమ్మింగ్, కరాటే, ప్లానిటోరియం, వీణ, డ్రామా, పేరిణి వంటివి పక్కన పెట్టినట్టు తెలుస్తున్నది. దీంతో అరకొర అంశాల్లో బోధన మాత్రమే పేద పిల్లలకు మిగిలింది. దీనికి తోడు కనీస వసతుల కల్పన, మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఇబ్బంది కలిగిస్తున్నది. కొన్ని సార్లు కేంద్రంలో తాగునీటికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని సిబ్బంది వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే వేసవి శిబిరాన్ని నిర్వహించేందుకు వారు సిద్ధపడుతున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఏదో అయిందనట్టుగానే శిబిరం నామమాత్రంగానే జరుగుతుందా? లేక ప్రభుత్వం పట్టించుకుని నిధులు కేటాయించి, బాలభవన్‌కు పూర్వపు ఉత్సాహాన్ని నింపుతుందో చూడాలి.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ప్రవీణ్ జన్మదిన వేడుకలు

నకిరేకల్ ప్రతినిధి, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ నాయకులు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వీర అభిమాని సాల్వేర్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు అందరూ కలసి కేక్ కట్ చేసి సాల్వేర్ ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ రేహన్, రామిని రమేష్, ఎండీ.అక్రం, జెల్లా వెంకటేష్, సాల్వేరు లింగం, వనం చిట్టి, జమీర్, గోదాసు భాస్కర్, మోటే రమేష్, గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్, గురుకు శివ, సందీప్, నోముల విష్ణు, ఉదయ్, శ్రీనివాస్, శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిండా ముంచిన అంకుర్ సీడ్స్

- రైతుల నిరసన.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు




గణపురం: అంకుర్ సీడ్స్ వాడితే మంచి దిగుబడి వస్తుందని రైతులకు ఆశ చూపి మాయమాటలు చెప్పి.. దిగుబడి వచ్చాక ఆ సీడ్స్‌ను తామే కొనుగోలు చేస్తామని నమ్మించి నిండా ముంచిన సంఘటన జయశంకర్–భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతులు చేసేదేమీ లేక సోమవారం అంకుర్ సీడ్స్ వరితో రోడెక్కి ధర్నా చేశారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండల కేంద్రానికి చెందిన 23మంది రైతులకు అంకుర్ సీడ్స్ వాడితే బాగా దిగుబడి వస్తుందంటూ 86 ఎకరాలకు సరిపోను ధాన్యాన్ని అంకుర్ సీడ్స్ ప్రతినిధులు ఇచ్చారు. దాంతో రైతులు దండు రాములు, దయ్యాల భద్రయ్య, మల్లయ్య, వడ్లకొండ దుర్వాసులు, వడ్లకొండ తిరుపతి, మామిండ్ల సారంగపాణి, పొట్లూరి సురేష్, రవి, కుమార్, తదితర రైతులు అంకుర్ సీడ్స్ వరి సాగు చేస్తున్నారు. 130 రోజులకు పంట దిగుబడి వస్తుంది. 60 రోజులకు పొట్టకు రావాల్సి ఉండగా 35 రోజులకే వచ్చింది. దాంతో ఆందోళన చెందిన రైతులు కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందించారు. అప్పటి నుంచి కంపెనీ ప్రతినిధులు రైతుల ఫోన్లు ఎత్తకుండా నిర్లక్ష్యం వహించారు.

దాంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. వేసిన పంట కూడా ఎకరాకు ఐదు బస్తాలు కూడా రాని పరిస్థితి. మొత్తం ధాన్యం తాలుగా ఉంది. దాంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సాంబమూర్తి.. సీడ్స్ ప్రతినిధులతో మాట్లాడి రెండు రోజుల్లో రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించి వెళ్లిపోయారు.

# సూగూరు గ్రామంలో ఒకే రోజు రెండు దేవాలయాలు శంకుస్థాపన

పెబ్బేరు, ఏప్రిల్ 24(తీన్మార్ న్యూస్): పూర్వం రెడ్డి రాజుల సంస్థానధీసుల పాలనలో సూగూరు సంస్థానంలో నిర్మించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయం, శ్రీ జనార్ధన స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకునందున గ్రామ పెద్దల నిర్ణయం మేరకు నూతన దేవాలయాలు దాతల సహకారంతో నిర్మించడానికి ఈ రోజున శంకుస్థాపన చేయడం జరిగిందని శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు రామకృష్ణ శర్మ నిర్వహించగా తాజ మాజీ సర్పంచ్ పెద్దికొట్ల వెంకటస్వామి తోపాటు గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, మాధవుడు, జయన్న శెట్టి, బుచ్చన్న యదవ్, వేణుగోపాల్, వెంకటేశ్ సాగర్, జనార్ధన్, వెంకటయ్య యదవ, గోపాల్ యదవ్, రాములు యదవ్, వెంకటస్వామి యదవ్, నారయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ధన, వస్తు రూపేన మా గ్రామ ప్రజలతోపాటు వివిధ గ్రామ ప్రజలు,



రాజకీయ నాయకులు, దాతలుగా పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇథనాల్ పరిశ్రమలను రద్దు చేయాలి

- పరిశ్రమలతో పర్యావరణానికి తీవ్ర హాని
- భూమిని కాపాడుకుందాం.. జీవకోటిని రక్షిద్దాం
- ఏక్లాస్‌పూర్ గ్రామస్తులు



మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండలం ఏక్లాస్‌పూర్, చిత్తలూరు గ్రామాల పరిధిలో ఉన్న ఇథనాల కంపెనీకి వ్యతిరేకంగా గ్రామస్తులు నిరసన తెలిపారు. ధరిత్రీ దినోత్సవం నిర్వహించారు. చిత్తలూరు గ్రామంలో ఏక్లాస్‌పూర్ రైతు మండలి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వస్తున్న విత్తనాల కంపెనీ రద్దు చెయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 28 ఇథనాల్ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గాలి, నీరు, భూమిని కాలుష్యం చేసే ఇథనాల్ పరిశ్రమలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేడు పర్యావరణ కాలుష్యం పెరిగిపోవడంతో భూతాపం పెరిగి.. మంచు కరిగి.. సముద్రమట్టం పెరిగి వివిధ సముద్రతీర పట్టణాలు కొట్టుకపోయే ప్రమాదాలు ఎక్కువయ్యాయన్నారు. కాలుష్యకారక పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి పోషించడంతో భూమి మండిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా జీవకోటికి, మానవుల మనుగడకు పూర్తి ప్రమాదం ఏర్పడే అవకాశం ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని భూమిని కాపాడటానికి అడవులను పెంచడం, కాలుష్యాన్ని నివారించడం, కాలుష్యకారక పరిశ్రమలను నిలుపుదల చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని ధరిత్రి దినోత్సవాన్ని ఏక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహించారు.

ప్రజలు కూడా నిత్యజీవితంలో ప్లాస్టిక్‌ను వాడటం తగ్గించుకొని పర్యావరణానికి హాని కలిగే పనులు చర్యలు చేపట్టొద్దని సూచించారు. చెట్లను నరక వద్దని, గుట్టలను, సహజ వనరులను కాపాడాలని కోరారు. వాగుల నుంచి ఇసుకను అడ్డగోలుగా తరలించొద్దన్నారు. సహజ వనరుల పరిరక్షణ కోసం ఎవరికి వారు చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే జీవావరణం, పర్యావరణం కాపాడబడి జీవవైవిధ్యం కొనసాగుతుందన్నారు. ఏక్లాస్ పూర్ రైతు మండలి ప్రతినిధులు ఉచోళ్ల రామచంద్రయ్య, మహేష్, బి.రామచంద్రయ్య, ఎండి ఆలీసబ్, పూజారి రాయప్ప, వెంకటప్ప, కుమ్మరి ఆంజనేయులు, ఎండి కథల్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ మీద ప్రేమతో బీజేపీపై అక్కసు!..
# కేసీఆర్ లైవ్ షోకి బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కౌంటర్

హైదరాబాద్ : టైటానిక్ షిప్ లా కుప్పకూలిన బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బ్రతికించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎసను నమ్మే పరిస్థితి లేదని, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్ అని, ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ అన్నారు.

కేసీఆర్ ఓ మీడియా చానెల్ కి ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలపై లక్ష్మణ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు చేసిన పాపాలకే ప్రజలు గత ఎన్నికల్లో శిక్షించారని, అందుకే పార్టీ నేతలతో పాటు కేడర్ కూడా దూరమవుతున్నారని అన్నారు. లిక్కర్ కేసుపై కేసీఆర్ వ్యాఖ్యలు అసంబద్ధంగా రాజ్యాంగ సంస్థలు, కోర్టులను తప్పుపట్టే విధంగా ఉన్నాయని, బెయిల్ బీజేపీ ఇస్తుందా అని ప్రశ్నించారు.

బిడ్డ మీద ప్రేమతో బీజేపీపై అక్కసు వెళ్లగక్కుతున్నారని, ఆ కేసులో ఉన్నావాళ్లే లొంగిపోయి నిజాలు బయటపెడుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. కేసీఆర్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుందని, ఆయన హెూల్ సేల్ గా పార్టీ పిరాయింపులు ప్రోత్సహించి, మంత్రి పదవులు దిగజారుడు రాజకీయాలు చేశారని, బీజేపీ ఏ ప్రభుత్వాన్ని కూలదోయదని, 8




సీట్లు ఉన్న బీజేపీ అధికారంలోకి వచ్చేది ఎలా సాధ్యమని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే అధికారమని చెప్పినట్లు తెలిపారు. అంతేగాక బీఆర్ఎస్ 17 స్థానాల్లో డిపాజిట్లు దక్కించుకుంటే గగనమని, ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదని, అన్ని పార్టీల కంటే బీజేపీ ఎక్కువ గెలుస్తున్నామని, అలాగే సికింద్రాబాద్ లో గెలుపు ఖాయం అయిందని కేవలం మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నామని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

# మరోసారి పతంజలి బహిరంగ క్షమాపణలు

ఢిల్లీ : ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ బుధవారం మరోసారి వార్తా పత్రికల్లో బహిరంగ క్షమాపణలు తెలియజేశారు.

సుప్రీంకోర్టు ఆగ్రహం నేపథ్యంలో నిన్నటితో పోలిస్తే మరింత పెద్ద సైజులో ఈ ప్రకటనలు ఇచ్చింది.

తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెబుతూ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని పతంజలి గ్రూప్ నిన్న సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసును నిన్న విచారించిన జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ ఎ.అమానుల్లా నేతత్వంలోని బెంచ్ క్షమాపణలను ప్రముఖంగా ప్రచురించారా? అని ప్రశ్నించింది. మునుపటి ప్రకటనల ఫాంట్, సైజు అదేనా? అని జస్టిస్ కోహ్లీ ప్రశ్నించారు. రాందేవ్, బాలకృష్ణ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ క్షమాపణల ప్రకటనను 67 పత్రికల్లో రూ. 10 లక్షల ఖర్చుతో ప్రచురించినట్టు చెప్పారు.



UNCONDITIONAL PUBLIC APOLOGY

In wake of on going matter before the Hon'ble Supreme Court of India (Writ Petition C. No. 645/2022), we in our individual capacity as well as on behalf of the Company, unconditionally apologise for the non-compliance or disobedience of directions/ orders of the Hon'ble Supreme Court of India.

We unconditionally extend the apology for holding meeting/press conference dated 22.11.2023. We earnestly apologize for the mistake made in publishing our advertisements and it is our whole-hearted commitment that such errors will not be repeated. We undertake to abide by directions and instructions of the Hon'ble Court with due care and utmost sincerity. We undertake to uphold the majesty of the court and comply with applicable laws and directions of the Hon'ble Court of law/relevant authorities.

Sincerely,

Patanjali Ayurved Limited,
Acharya Balkrishna,
Swami Ramdev,
Haridwar, Uttarakhand

స్పందించిన జస్టిస్ కోహ్లీ.. ప్రకటనలను కత్తిరించి తమకు సమర్పించాలని కోరారు. అవి వాస్తవ పరిమాణంలోనే ఉండాలని, ఈ క్రమంలో వాటిని పెద్దగా చూపించే ప్రయత్నం చేయవద్దని ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేస్తూ ఆ రోజున రాందేవ్, బాలకృష్ణ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

# రైల్ల భద్రతకు చర్యలు

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్

హైదరాబాద్: రైల్ల కార్యకలాపాలకు సంబంధించిన భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ అధికారులకు సూచించారు. సికింద్రాబాద్‌లో వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జోన్‌లోని అన్ని స్టేషన్లలో తాగునీటి వసతు లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైళ్లలో నీరు నింపే వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశిం చారు. తాగునీటి లభ్యతపై ప్రయాణికుల నుంచి వచ్చిన స్పంద నను ఆయన సమీక్షించారు. వేసవికాలంలో నడుస్తున్న ప్రత్యేక రైళ్ల ఆక్యుపెన్సీ, వాటి రన్నింగ్‌పై వివ రాలు అడిగి తెలుసుకున్నారు.

# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో కార్పొరేట్లకే ప్రయోజనం

**- జీడీపీలో శ్రామికవర్గం భాగస్వామ్యం ఎక్కడుందో ఆలోచించాలి**

**- కార్మికులు ఐక్యంగా ఉండి.. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలి : సెమినార్‌లో నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్**



సిటీ: ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థలోకి చేరినా.. దేశంలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ఆర్థిక వ్యవస్థ మెరుగుపడలేదు.. అదానీ, అంబానీల ఆదాయం మాత్రమే పెరిగిందని నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్ అన్నారు. 2027 నాటికి 5 లక్షల కోట్ల డాలర్లతో ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని అభివృద్ధి చేస్తామని మోడీ ప్రభుత్వం చెబుతున్నా.. దానివల్ల కార్పొరేట్ శక్తులకే ఉపయోగం కానీ.. శ్రామిక వర్గానికి ఎలాంటి ఉపయోగమూ లేదన్నారు. సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గోల్కొండ చౌరస్తాలోని ఆ సంఘం కార్యాలయంలో "పార్లమెంట్ ఎన్నికలు–కార్మికవర్గ కర్తవ్యం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాభాస్కర్ మాట్లాడుతూ. మోడీ బ్రహ్మాండంగా పెరుగుతుందన్న జీడీపీలో ప్రజలందరి ఆదాయం పెరుగుదల ఉండదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దేశంలో పదేండ్లలో బ్యాంకుల ప్రయివేటీకరణతోపాటు బ్యాంకులు, ఎల్ఐసీ, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలే ఇవ్వలేదన్నారు. మరోవైపు ప్రభుత్వరంగ సంస్థలు ప్రయివేటు వారి చేతికి వెళ్లిపోతున్నాయన్నారు. కాంట్రాక్టు, క్యాజువల్ ఉద్యోగాలే తప్ప.. పర్మినెంట్ ఉద్యోగాలు లేవన్నారు. సామాన్యుల జీవితాలు ఇలా ఉన్నప్పుడు జీడీపీలో శ్రామికవర్గం భాగస్వామ్యం ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. మోడీ సర్కారు చెబుతున్న జీడీపీతో పేదలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలతో కాంట్రాక్టు ఉద్యోగాల సంఖ్య పెరగడంతోపాటు వేతనాల మీద పెట్టే ఖర్చు తగ్గుతోందని చెప్పారు. సరళీకృత ఆర్థిక విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని పలువురు అర్థశాస్త్రవేత్తలు చెబుతున్నారని, ఈ ఆర్థిక విధానాలు తీసుకొచ్చిన అమెరికా ఇప్పుడు రక్షిత ఆర్థిక వ్యవస్థను అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ విధానాలు చూపే మోడీ.. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదన్నారు. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందన్నారు. కానీ దేశంలోని వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లు కేవలం మోడీ గొప్పతనాన్ని ప్రమోట్ చేసే పనిలో ఉన్నాయని విమర్శించారు. తాజాగా దేశంలో 190 పార్లమెంట్ స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మోడీ సర్కారు ఓడిపోతుందని స్పష్టంగా తెలుస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ నిస్సిగ్గుగా ప్రజల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలకు తెరలేపిందన్నారు. ఢిల్లీలో నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రైతులే స్ఫూర్తిగా కార్మిక లోకం ఐక్యమై.. కార్మిక వర్గానికి హానికరంగా మారిన ఈ దుర్మార్గపు బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి ఎం.వెంకటేష్, నగర శ్రామిక మహిళాకన్వీనర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిపర్వతం వద్ద ఫొటో దిగుతూ జారిపడి మహిళ మృతి



హైదరాబాద్: ఇండోనేసియాలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఇజెన్ అగ్నిపర్వత సమూహ పార్క్ వద్ద విషాదం చోటుచేసుకుంది. అగ్నిపర్వతాల సందర్శనకు వచ్చిన ఓ చైనా మహిళ ఫొటో తీసుకొనే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలుజారి అగ్నిపర్వత బిలంలో పడి మృతిచెందింది. న్యూయార్క్ పోస్ట్ కథనం ప్రకారం హువాంగ్ లిహాంగ్ అనే మహిళ తన భర్తతో కలిసి అగ్నిపర్వతం విరజిమ్మే నీలి మంటలను తిలకించేందుకు వచ్చింది.

సూర్యోదయాన్ని తిలకించేందుకు అగ్నిపర్వత బిలం అంచుకు ఆ దంపతులు చేరుకున్నారని పోలీసులు తెలిపారు. ఫొటోలు తీసుకొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పలుమార్లు హెచ్చరించడంతో తొలుత వారిద్దరూ బిలానికి కాస్త దూరంగానే నిలబడ్డారని టూర్ గైడ్ అధికారులకు చెప్పాడు. అయితే ఆ తర్వాత ఆ మహిళ సెల్ఫీ కోసం వెనక్కి నడిచే క్రమంలో ఆమె డ్రెస్ కాళ్లకు తగిలి సుమారు 246 అడుగుల (75 మీటర్లు) ఎత్తు నుంచి బిలంలోకి పడి మృతిచెందిందని న్యూయార్క్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఆమె మృతదేహాన్ని బిలంలోంచి బయటకు తీసుకొచ్చేందుకు రెండు గంటల సమయం పట్టినట్లు అధికారులు తెలిపారు.

# పిఓలకు శిక్షణ ఇవ్వండి

**హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సిటీ: పార్లమెంట్ ఎన్నికలను సజావుగా, సునయాసంగా నిర్వహించి విజయవంతం చేసేలా పిఓలు, ఏపీఓలకు సరియైన శిక్షణ ఇవ్వాలని హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏఆర్ఓ, ఏఎల్ఎం ఎస్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఏఎల్ఎంఎస్‌లు క్రియాశీలక పాత్ర నిర్వహించి నారని, ఎంతో బాగా పనిచేశారని అభినందించారు. పార్ల మెంట్ ఎన్నికలలో కూడా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. జీవోలు ఏపీవోలు ఎన్నికలను సునా యాసంగా నిర్వహించేలా సరియైన శిక్షణ ఇవ్వాలన్నారు. థియరీ కంటే ఆచరణాత్మక (ప్రాక్టికల్) శిక్షణకు అధిక సమయం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల రోజు, ఎన్నికల ముందు రోజు(ప్రీ పోల్ డే ) రోజు ఏ ఏ పంపాలి, ఎన్నికల ఫారములు ఎలా నింపాలి, పోల్ డైరీ,17 సి,17 ఏ ఫారం,ముఖ్య మైన ఫారాలు ఎలా నింపాలి, టెండర్ ఓట్లు, రికార్డెడ్ ఓట్లు, పోస్టల్ ఓట్లు, ఈవీఎం, పోల్ డైరీ, మాక్ పోల్ సర్టిఫికెట్ ఫారమ్స్ నింప డంలో పిఓలకు, ఎపిఓ లకు సరియైన శిక్షణ ఇవ్వాలని అయన సూచించారు. థియరీ కంటే ప్రాక్టికల్ శిక్షణ కు ఎక్కువ సమయం ఇస్తే సులువుగా అర్థమవుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ వెంకటాచారి, ఈ డిఎం రజిత, ఎలక్షన్ తాసిల్దార్ జహురుద్దీన్,ఏఆర్ఓలు,ఏఎల్ఎంటిలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సీఎస్ శాంతికుమారి ఆదేశం**



–హైదరాబాద్: వేసవి నేపథ్యంలో వచ్చే నెల రోజుల పాటు రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారి అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్, నీటిపారుదల, పంచాయితీరాజ్ శాఖల అధికారులతో సీఎస్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు. సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో నీటి పరిస్థితిని ప్రస్తావిస్తూ సంబంధిత సీజీఎం ముందస్తు అనుమతితో మాత్రమే నిర్వహణ పనులు చేపట్టాలనీ, ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ తమ పరిధిలోని మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నీటి సరఫరాను పర్యవేక్షించాలని చెప్పారు. అలాగే మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు సైతం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నాగార్జునసాగర్ నుంచి నీటి పంపింగ్ ఇప్పటికే ప్రారంభమైందనీ, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోటు ఉండదని సీఎస్‌కు వివరించారు. తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. సీడీఎంఏ దివ్య మాట్లాడుతూ మంచినీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నామనీ, లీకేజీలు ఏవైనా ఉంటే వెంటనే సరిచేస్తున్నామని సీఎస్‌కు చెప్పారు. .ప్రతి మున్సిపాల్టీలో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశామనీ, నీటి సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా చూస్తున్నామన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిషోర్, పంచాయత్ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా, ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, జలమండలి ఎండీ బీ సుదర్శన్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# 2030 వరకు తెలంగాణ ఎడారిగా మారబోతుంది

**మీరు వింటున్నది నిజమే**

**ప్రముఖ వ్యాసకర్త సయ్యద్ జావిద్ పాషా**

కమాన్ పూర్: రాబోయే 2030 వరకు తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారబోతుందని ప్రముఖ వ్యాసకర్త ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కి చెందిన సయ్యద్ పాషా తెలిపారు. తెలంగాణ ప్రాంతంలోని నది మానేరు పరిహక ప్రాంతాలలో ఇసుకను తీయడం వల్ల నీటిమట్టం పడిపోతుంది. 10 అడుగుల లోతులో ఉండే నీటి మట్ట ఇప్పటికే ముప్పై అడుగుల వరకు పడిపోయింది భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి ఇప్పటికే పంట పొలాల్లో నీరందకా రైతులు ఇబ్బంది పడుతున్నారు పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇక తాగునీటికి ఇబ్బంది తప్పడం లేదు వర్షాకాలంలో ఎప్పుడో పోయిన వాన ఇంతవరకు జాడలేదు. వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడిన నిల్వ చేసుకునే ప్రాజెక్టులు ఎన్ని ఉన్నా అవి తాగు నీటిని సరఫరా చేయడం భవిష్యత్తులో చాలా కష్టంగా మారబోతుంది . ఇక సాగునీరు విషయానికి వస్తే పంటలకు నీరు అందక రైతులు వ్యవసాయం మానుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇక పల్లెల్లో పని లేక పల్లెవాసులంతా పట్నం పోయే పరిస్థితి ఏర్పడుతుంది. రైతులు పంటలు పండిస్తేనే మన 5 వేళ్ళు లోపలికి పోతున్నాయి. అలాంటి రైతుకు ఆధారమైన అటువంటి వనరులైన ఇసుకను తరలించడం వలన భవిష్యత్తులో ఏం జరుగుతుందో భయం వేస్తుంది. ప్రభుత్వాలు ఆదాయాన్ని తప్ప రైతుల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు రైతులే దేశానికి వెన్నుముక అన్నారు వెన్నుముకనే విరిగా కొట్టారు. మన కంట్లోకి మన వేలును గుచ్చుకున్నట్టుంది . బాధ ఇప్పుడు తెలియకపోయినా భవిష్యత్తులో చాలా బాగా తెలుస్తుంది. ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి మన వనరులను మనం కాపాడుకుందాం. మన పిల్లల భవిష్యత్తును కాపాడుదాం.

# ఓయూ ఫండ్స్ స్వాహా కేసులో ఆరుగురికి ఊరట



హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన రూ.1.18 కోట్లను దుర్వినియోగంపై 1993 నాటి కేసులో ఆరుగురు సిబ్బందికి హైకోర్టు తీర్పు ద్వారా ఊరట లభించింది. వారికి జైలు శిక్ష విధిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. నిధుల దుర్వినియోగానికి సంబంధించి బ్యాంక్ సిబ్బందిని ఒక్కరిని కూడా విచారించలేదనీ, ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యం నిందితుడి నేరాన్ని నిరూపించేలా ఉండాలని తెలిపింది.

వేరే ఉద్యోగులతో కలసి డైరెక్టర్ గోపాలన్ ప్రింటింగ్ మెటీరియల్ కొనుగోలు వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరిగిందని వర్సిటీ రిజిస్ట్రార్ 1993లో ఏసీబీకి ఫిర్యాదు చేశారు.

రూ.1.18 కోట్ల విలువ చేసే ప్రింటింగ్ సామగ్రి, స్టేషనరీ కొనుగోలు అక్రమాల కేసులో ఏసీబీ 11 మందిపై చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రింటింగ్ ప్రెస్ చీఫ్ ప్రాసెస్ ఆపరేటర్ బాలమల్లేశ్వర్‌రావు, కంపోసిటర్ జి.చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అన్వర్, జి.దామోదర్, మిషన్ మ్యాన్ కె.ఎల్. రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ వి.సత్యనారాయణలకు ఏసీబీ కోర్టు 2007లో శిక్ష విధించింది. దీనిని వాళ్లంతా హైకోర్టులో సవాల్ చేయడంతో ఏసీబీ కోర్టు తీర్పును రద్దు చేస్తూ జస్టిస్ కె.సురేందర్ తీర్పు చెప్పారు.

# విభజన హామీలు నెరవేరేది ఎప్పుడు?

**- కలగానే మామునూరులో విమానాశ్రయం**

**- వరంగల్ సమస్యలపై పార్లమెంటులో పోరాడే ఎంపీ కావాలి**




హన్మకొండ: రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు సాక్షిగా తెలంగాణ విభజన సమయంలో వరంగల్ ప్రజలకు ఇచ్చిన విభజన హామీలతోపాటు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మామునూరులో విమానాశ్రయం, వరంగల్ నగరంలో అండర్ డ్రయినేజీ, టెక్స్‌టైల్ పార్క్ లాంటి హామీలు ఎప్పుడు నెరవేరుతాయని వరంగల్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సమస్యల కోసం పార్లమెంట్‌లో పోరాడే అభ్యర్థిని గెలిపించాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. కాగా, ఏపీ పునర్విభజన చట్టంలో కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం పొందుపరిచింది. పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేండ్లు గడిచినా ఇంతవరకు ఒక్క హామీని కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదు. గతంలో ఈ ప్రాంతం నుంచి గెలిచిన వారు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేదన్న ఆరోపణలు ప్రజల్లో ఉన్నాయి.

**కోచ్ ఫ్యాక్టరీ కోరిక తీరేదెప్పుడు?**

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమందికి ఉద్యోగ కల్పన కల్పించే అతి ప్రధానమైన కోచ్ ఫ్యాక్టరీ దశాబ్దాల కాలంగా వరంగల్ ప్రజలను ఊరిస్తూనే ఉంది. కేంద్రంలో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పుతామని హామీ ఇచ్చింది. దేశంలో సరిపడా రైల్వే వ్యాగన్లు ఉన్నాయని ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని బీజేపీ ప్రకటించి దాన్ని గుట్టు చప్పుడు కాకుండా గుజరాత్‌కు తరలించింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో తూతూ మంత్రంగా రైల్వే ఓవరాయిలింగ్ ఫ్యాక్టరీని మోడీ ప్రారంభించారు. దీనివల్ల ఏమీ ఉపయోగం లేదని గతంలో వార్తలూ వచ్చాయి. అలాగే, బయ్యారంలో సరిపడా ఉక్కు నిలువలు ఉన్నా ఆ ప్రాంతాన్ని కనీసం పరిశీలించకుండానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ముందుకు రావడం లేదు.

**ఎట్టకేలకు ప్రారంభమైన గిరిజన యూనివర్సిటీ..**

గత ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతంలో బీజేపీ అధికారంలోకి రావడానికి విభజన హామీల్లో ఏదో ఒక హామీని నిలబెట్టుకోకపోతే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని భావించిన బీజేపీ.. ఆగమేఘాల మీద ములుగు ప్రాంతంలో ఒక ప్రయివేటు భవనంలో ప్రధాన మోడీ చేతుల మీదుగా యూనివర్సిటీని ప్రారంభించారు. వీటితోపాటు వరంగల్ మామునూరు లో విమానాశ్రయం, ప్రధానంగా వర్షాకాలంలో నీట మునుగుతున్న వరంగల్ నగరాన్ని కాపాడటానికి అండర్ డ్రయినేజీ సిస్టమ్, సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రధాన సమస్యలు తీరాలంటే రాబోయే ఎన్నికల్లో వరంగల్ సమస్యలపై పార్లమెంటు సాక్షిగా పోరాడే అభ్యర్థిని గెలిపించాలని వరంగల్ ప్రజలు కోరుకుంటున్నారు.

# భూమి పోతే ఆత్మహత్యలే శరణ్యం

**- గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వేను అడ్డుకున్న రైతులు**




మొగుళ్ళపల్లి: మంచిర్యాల నుంచి వరంగల్ వరకు చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేలో వ్యవసాయ భూములు పోతే ఆత్మహత్యలే శరణ్యమని ములుగు జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట బాధిత రైతులు స్పష్టం చేశారు. సోమవారం ఇస్సిపేట శివారులో చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వేను రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నుంచి హన్మకొండ జిల్లా ఊరుకొండ వరకు చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే.. మండలంలోని మొగుళ్లపల్లి, మేదరమెట్ల, ఇస్సిపేట, రంగాపూర్ గ్రామాల ద్వారా వెళుతుంది. అర్ఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు సర్వే నిర్వహిస్తుండగా రైతులు పురుగుల మందు డబ్బాను పట్టుకొని నిరసన వ్యక్తం చేసి సర్వేను అడ్డుకున్నారు. జాతీయ రహదారికి ఎట్టి పరిస్థితుల్లో వ్యవసాయ భూములు ఇవ్వమని భూ నిర్వాసిత రైతులు తెలిపారు. జాతీయ రహదారిలో చాలామంది రైతులు తమ వ్యవసాయ భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా భూమిని నమ్ముకుని వ్యవసాయాన్ని చేస్తున్న తమకు.. భూమి పోతే జీవనోపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ప్రకారం కాకుండా ప్రభుత్వ రేటు ప్రకారం భూములకు ధరలు నిర్ణయించడం రైతులను మోసం చేయడమేనన్నారు.

బలవంతంగా రోడ్డు నిర్మాణం పనులు చేపడితే కుటుంబమంతా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామన్నారు. అనంతరం రైతులందరూ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునితకు సర్వేను అపాలంటూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు రాంరెడ్డి, అన్నారెడ్డి, లింగారెడ్డి, ముత్తరెడ్డి, సంపత్‌రావు, కృష్ణ, కొమురయ్య, సుధాకర్ రావు, నరసింగరావు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


# అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టిన బైక్.. ఒకరు మృతి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు.ఈ విషాదకర సంఘటన ఇప్పలపల్లి శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల దేవేందర్(33)ద్విచక్ర వాహనం పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవేందర్ రాత్రి కాల్వ శ్రీరాంపూర్‌కి వెళ్లి స్వగ్రామమైన మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్య పల్లెకు వస్తుండగా ఇప్పలపల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓంకార్ యాదవ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, మృతునికి భార్య జ్యోతి, కుమారుడు యశ్వంత్ ఉన్నారు. దేవేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

# ఆర్టీసీ డ్రైవర్‌పై ప్రయాణికుడి దాడి..

## బస్సులు నిలిపేసిన డ్రైవర్లు

వికారాబాద్ : వికారాబాద్ బస్టాండ్‌లో ఓ ప్రయాణికుడు అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఆర్టీసీ డ్రైవర్‌పై ఆ ప్రయాణికుడు దాడికి పాల్పడ్డాడు. దీంతో బస్సులను డ్రైవర్లు నిలిపివేసి ఆందోళకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ రాములు.. టిఫిన్ చేసేందుకు వికారాబాద్ బస్టాండ్‌లో బస్సును నిలిపివేశాడు. బస్సులోనే కండక్టర్, డ్రైవర్ కలిసి టిఫిన్ చేసేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో నవాజ్ అనే ప్రయాణికుడు వచ్చి బస్సు ఆలస్యంపై ప్రశ్నించాడు. టిఫిన్ చేస్తున్నాం.. ఐదు నిమిషాల్లో బయల్దేరుతుందని డ్రైవర్.. ప్రయాణికుడికి చెప్పాడు. అవేమి వినిపించుకోని నవాజ్.. డ్రైవర్‌ను అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆర్టీసీ డ్రైవర్లంతా కలిసి దాదాపు 45 బస్సులను నిలిపేశారు. డ్రైవర్ రాములుపై దాడి చేసిన నవాజ్‌ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేస్తున్నారు. నవాజ్‌పై ఆర్టీసీ అధికారులు వికారాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సుల నిలిపివేతతో పరిగి, తాండూరు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

# వడ్లు కొనాలని కోరుతూ.. పోలీసుల కాళ్లు మొక్కిన మహిళా రైతు

జనగామ : తెలంగాణలోని అన్నదాతలను కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదు.

దీంతో కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి పాడైపోతోంది. వడ్లను కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాలని అన్నదాతలు ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు.

జనగామ మార్కెట్‌ను గత 15 రోజులుగా తెరవలేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్లను కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని రైతులు పేర్కొన్నారు. ఈ క్రమంలో పలు సంఘాలు రైతులకు మద్దతుగా ధర్నా నిర్వహించాయి. దీంతో జనగామ మార్కెట్ వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓ మహిళా రైతు వడ్లు కొనాలని కోరుతూ.. పోలీసుల కాళ్లు మొక్కింది. ఇక



క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వాలని రైతులు, నాయకులు డిమాండ్ చేశారు. మహిళా రైతు పోలీసుల కాళ్లు మొక్కిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్

# కబ్జాకు గురవుతున్న కుమ్మరికుంట్ల పెద్ద చెరువు..

- దర్జాగా చెరువును ఆక్రమిస్తున్న వైనం
- మట్టి పోసి చెరువును ఆక్రమిస్తున్న రైతులు
- అధికారులు స్పందించకుంటే చెరువు కనుమరుగు అయ్యే ప్రమాదం

దంతాలపల్లి: వేసవి కావడంతో భూగర్భ జలాలు అడుగంటడంతో చెరువులు ఎండిపోతున్నాయి. ఇదే క్రమంలో కుమ్మరికుంట్ల పెద్ద చెరువు పూర్తిగా ఎండిపోతుండడంతో అక్రమార్కులకు వరంల మారింది. దీంతో పెద్ద చెరువుకు సంబంధించిన మత్స్యశాఖ సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అక్రమంగా చెరువు మట్టిని తవ్వి నడిచెరువులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలతో నడిచెరువులో మట్టి కుప్పలు పోయిస్తు అక్రమార్కులకు గజలకు కొద్ది భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామాలలో భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో అక్రమార్కులు చెరువులను అక్రమిస్తున్నారు. ఇప్పటికే వందల ఎకరాల భూమిని కబ్జా అయినదని గ్రామంలోని పలువురు ఆరోపిస్తున్నారు. చెరువు శిఖంలోని వివిధ ప్రాంతంలో అక్రమార్కులు చెరువులు కబ్జా



చేసేందుకు మట్టిపోసి చదును చేశారు. దీంతో సుమారు వందల గజాల మేర చెరువును ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులు స్పందించి పెద్ద చెరువు అక్రమనకు గురికాకుండా చూడాలని గ్రామ ప్రజలు, ముదిరాజులు కోరుతున్నారు.

భూములు డిమాండ్ పెరగడంతో మండలంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి దీంతో చెరువులు, కుంటల శిఖం భూములపై అక్రమార్కుల కన్ను పడింది. మండలంలోని కుమ్మరికుంట్ల నిదానపురం గ్రామాల్లో శిఖాలు కాలక్రమేన కబ్జాకు గురవుతున్నాయి. దీనివల్ల చెరువుల విస్తీర్ణం తగ్గిపోతుంది. ఈ భూముల్లో చేపట్టిన నిర్మాణాలు, నడిచెరువులు అడ్డుగా పోస్తున్న మట్టి కుప్పలు, వరదలకు అడ్డుగా ఉ ఒడడంతో నీటి నిల్వ సామర్థ్యం కూడా తగ్గుతుంది.

సమన్యాయ లోపం

మండలంలో సాగు విస్తీర్ణం సుమారు 8 299 ఎకరాలకు పైగా ఉ ంది. అందులో సుమారు 1450 ఎకరాలకు చెరువుల నీరే ఆధారం. ఆయా చెరువు కుంటలను నమ్ముకొని సాగు చేస్తున్న రైతులు కబ్జాల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం లేదు. చెరువుల రక్షణ బాధ్యత రెవిన్యూ, నీటిపారుదల శాఖలదే. ఈ రెండు శాఖల అధికారుల మధ్య సమన్యాయ లోపం అక్రమార్కులకు వరంగా మారుతుంది. ఫలితంగా వారు కబ్జాలు చేస్తూ సాగు చేసుకుంటున్నారు. ఇరు శాఖల అధికారులు వెంటనే స్పందించి సర్వేలు చేపట్టి కబ్జాలను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మేడ్చల్: ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి ఉప్పల్ చెరువు కట్టపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి ద్విచక్ర వాహనం స్కిడ్ అయి రోడ్డుపై పడిపోగా వెనుక నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు యువకుడి తలపై నుండి వెళ్లడంతో యువకుడు అక్కడికక్కడే మృ చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

# సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా నివాసాల్లో ఏసీబీ సోదాలు..

హనుమకొండ: మంత్రి సీతక్క దోస్త్, మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

హనుమకొండలోని ఆమె ఇంటితోపాటు నర్సాంపేటలో నివాసముంటున్న తస్లీమా భర్త ఇంట్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. గత నెల 22న లంచం తీసుకుంటూ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే.

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీశ్ తన 128 గజాల స్థలానికి రిజిస్ట్రేషన్ కోసం మార్చి నెల మొదటి వారంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్‌ను సంప్రదించాడు. ఆమె సూచన మేరకు కార్యాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆలేటి వెంకటేశ్‌ను కలువగా.. ప్రభుత్వ ధర ప్రకారం గజానికి రూ.100 ఉ ంటుందని, కానీ ఇక్కడ మాత్రం గజానికి రూ.200 చొప్పున ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని వెంకటేశ్ చెప్పాడు. దీంతో హరీశ్ మళ్లీ సబ్ రిజిస్ట్రార్‌ను కలిశాడు. మొత్తం రూ.19,200 ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పింది. వెంటనే ఆయన వరంగల్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఒప్పందంలో భాగంగా హరీశ్ గత నెల 22న కార్యాలయానికి వెళ్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు డబ్బులు ఇవ్వబోయాడు. ఆఫీస్‌లో పనిచేసే వెంకటేశ్‌కు ఇవ్వాలని ఆమె సూచించడంతో బాధితుడు హరీశ్ రూ.19,200ను వెంకటేశ్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంకటేశ్ వద్ద రూ.19,200లతోపాటు అదనంగా 1.72 లక్షలు లభించాయి. కార్యాలయంలో కూడా సోదాలు నిర్వహించారు. తస్లీమాతోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకటేశ్‌పై కేసు నమోదు చేశారు. అవినీతిని మార్గంగా ఎంచుకొని సేవ పేరుతో



ప్రచారం పొందుతున్న మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ తస్లీమా నస్రిన్ నైజం బయటపడింది. తస్లీమాకు ఉద్యోగం వచ్చిన తర్వాత ములుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా 12 ఏండ్లు అకడే విధులు నిర్వహించింది. గత ఏడాది బదిలీల్లో భాగంగా మహబూబాబాద్‌కు వచ్చింది. ప్రభుత్వ సెలవులు వస్తే చాలు మహిళలతో కలిసి నాట్లు వేయడం, పత్తి ఏరడం, మిర్చి తెంపడం వంటి కార్యక్రమాలు చేస్తూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసుకుంటుంది. కార్యాలయానికి వచ్చే సమయంలో ఆటో, బస్సు, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేస్తూ విస్తృత ప్రచారం చేస్తుంది. ఈమె ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం, ఎవరైనా మరణిస్తే వారి ఇంటికి వెళ్లి 25 కిలోల బియ్యం బస్తా, నగదు ఇచ్చి ఫొటోలు దిగడం వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయడం చేస్తుంటుంది. తస్లీమా మరో కోణంలో రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులతో సెల్ఫీలు దిగుతూ బాబాయ్, తమ్ముడు అంటూ వరుసలు కలిపేస్తుంది. ఏసీబీ అధికారుల దాడుల్లో తస్లీమా అసలు నైజం బయటపడింది.

# ఎట్టకేలకు మెట్రో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్!

- ఆరేండ్ల తర్వాత నాంపల్లిలో 'ఎంఎల్‌పీ' అందుబాటులోకి
- 2వేల గజాల్లో రూ.80కోట్లతో పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్మాణం
- సుమారు 250 కార్లు, 20 టూవీలర్ పార్కింగ్‌కు అవకాశం
- కోవిడ్, ఇతర కారణాలతో నిర్మాణంలో జాప్యం.. పెరిగిన వ్యయం
- నెలరోజుల్లో ట్రయల్ రన్ నిర్వహించేలా అధికారుల కసరత్తు
- ఎంఎల్‌పీ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మెట్రో ఎండీ పరిశీలన

సిటీ: ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ (ఎంఎల్‌పీ) పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. మెట్రో రైలు తొలినాళ్లలో అంటే దాదాపు ఆరేండ్ల క్రితం ఎంతో ప్రతిష్టాత్మకమైన మల్టీ లెవల్‌కార్ పార్కింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి సంబంధించిన భూమి పూజను అప్పటి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో కలిసి నిర్వహించిన విషయం తెలిసిందే.

హైదరాబాద్ నాంపల్లిలో సుమారు అర ఎకరం స్థలంలో పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) విధానంలో రూ.80 కోట్లతో ఎంతో అత్యాధునిక



సాంకేతిక పరిజ్ఞానంతో ఈ 15 అంతస్తుల భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. మిగిలిన పనులను త్వరతగతిన పూర్తిచేసి.. నెల రోజుల్లో ట్రయల్ రన్ నిర్వహించేలా మెట్రో అధికారులు కసరత్తు చేస్తున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎంఎల్‌పీకి సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మెట్రో ఎండీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఆధునిక పార్కింగ్ కాంప్లెక్స్ మన నగర కీర్తికిరీటంలో మరో కలికితురాయి కాగలదని అన్నారు. దేశంలో నూతన పార్కింగ్ విప్లవానికి ఈ ప్రాజెక్టు నాంది పలికిందని తెలిపారు. పీపీపీ విధానంలో రూ.80కోట్ల ప్రాజెక్టు నిర్మాణంతో దేశంలోనే ప్రప్రథమంగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధా నంలో.. తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు చెప్పారు. ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయని, ఒక నెలలోగా ట్రయల్ రన్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

# 14 ఏళ్ల బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం అనుమతి..

ఢిల్లీ: లైంగికదాడికి గురై గర్భం దాల్చిన మైనర్ బాలిక అబార్షన్‌కు సుప్రీంకోర్టు అనుమతించింది. వైద్య పరంగా వైద్యపరంగా 30 వారాల గర్భ విచ్ఛిత్తికి అంగీకరించింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన సర్వోన్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని అబార్షన్‌ను అనుమతి మంజూరు చేసింది. భారతీయ చట్టాల ప్రకారం గర్భం దాల్చిన తర్వాత 24 వారాలు దాటితే.. అబార్షన్‌కు కోర్టు అనుమతి తప్పనిసరి. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఈ దశలో అబార్షన్ చేయించుకోవడం వల్ల కొంత ప్రమాదం ఉంటుంది.. కానీ, ప్రసవం కంటే ఆమె ప్రాణాలకు ముప్పు ఎక్కువ కాదని అభిప్రాయపడింది. ఆమెకు 14 ఏళ్లు, ఇది అత్యాచారం కేసు.. ఇది అసాధారణమైన కేసు కాబట్టి మేము మెడికల్ టెర్మినేషన్‌కు అనుమతిస్తాం' అని సీజేఐ అన్నారు. కేసు వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రకు చెందిన మైనర్ బాలిక లైంగికదాడికి గురికాగా.. ఆమె గర్భం దాల్చింది. కానీ, ఈ విషయం ఆలస్యంగా గుర్తించిన బాధితురాలి తల్లి.. అబార్షన్ కోసం అనుమతి కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని అభ్యర్థించారు. అయితే, ఈ అభ్యర్థనను బాంబే హైకోర్టు తోసిపుచ్చింది. ఆరు నెలల దాటిపోయిందని, ఇప్పుడు అబార్షన్ చేస్తే పిండస్థ శిశువు జన్మించే అవకాశం ఉందని పేర్కొంటూ పిటిషన్‌ను తిరస్కరించింది.

దీంతో బాధిత కుటుంబం సుప్రీంకోర్టుకు గడపతొక్కింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ ధర్మాసనం.. ముంబయిలోని సియాన్ ఆస్పత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. ఈ దశలో అబార్షన్ వల్ల బాలిక



శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో తెలియజేయాలని సూచించింది. కోర్టు ఆదేశాలతో నివేదిక సమర్పించిన మెడికల్ బోర్డు.."ఈ సమయంలో అబార్షన్ వల్ల కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. ప్రసవం తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే అదేమంత ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించడం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది' స్పష్టం చేసింది. ఈ నివేదికను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి పూర్తి న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తమకున్న విస్తృత అధికారాలను ఉపయోగించినట్టు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది.

# గెలిపిస్తే సింగరేణి కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతా : కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం సాధించాక నాడు కేసీఆర్ సింగరేణి కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించారని మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌కే-7,ఆర్‌కే-7ఎన్‌టీ గనుల వద్ద కార్మికులతో కలిసి గేట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ..

సింగరేణి కార్మికులు ఉద్యమ సమయంలో ఎంతో చురగ్గా పాల్గొన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించడంతో బీఆర్ఎస్‌కు, సింగరేణి కార్మికులకు అవినాభావ సంబంధం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణిని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నది. దీనిని అడ్డుకోవాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. సింగరేణి కార్మికుడిగా 26



సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉంది. నాకు ఒక్క అవకాశం ఇస్తే సింగరేణి కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతానని హామీనిచ్చారు.

# మహిళపై అత్యాచారం.. రక్తస్రావంతో మృతి చెందిన మహిళ

గుర్తు తెలియని మహిళపై అత్యాచారం, హత్య చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఓ మహిళ మృతదేహం కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఉన్న ఏఆర్ పైప్ వర్క్‌షాపు సెల్లార్‌లో పడి ఉండడాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ మృతదేహం రక్తంలో ఉండడంతో, అత్యాచారం చేయడం వల్ల తీవ్ర రక్తస్రావమై మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తు చేసిన పోలీసులు అత్యాచారానికి గురై మృతిచెందిన మహిళ మూసాపేటకు చెందిన సుజాత(45) గా గుర్తించారు. మృతిచెందిన మహిళ కూలీ పనిచేస్తూ కల్లు తాగుతూ తిరిగేదని తెలిసింది. మృతురాలికి భర్త, పిల్లలు లేనట్లు పోలీసుల విచారణలో తెలిసింది. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలను పరిశీలించారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మహిళను బిల్డింగ్ సెల్లార్‌లోకి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు గుర్తించారు. నిందితులు ఇద్దరు బైక్‌పై వచ్చి మహిళపై అత్యాచారం చేసినట్లు గుర్తించారు. బైక్




నంబర్ ఆధారంగా పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నల్గొండలో త్రిముఖ పోటీ

నల్గొండ, : నల్గొండ లోక్ సభ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రమిస్తుంటే మోదీ చరిష్మాతో గెలిచేందుకు బీజేపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుంది. ఈసారి గెలుపు మాదేనంటూ బీఆర్ఎస్ అంటోంది.నల్గొండ లోక్ సభా నియోజకవర్గంలో విజయం కోసం మూడు ప్రధాన రాజకీయ పార్టీలు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. నల్గొండ లోక్ సభ నియోజకవర్గానికి ఇప్పటి వరకు 17 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి.

మొత్తంగా వామపక్షాలు 8 సార్లు, కాంగ్రెస్ 6, టీడీపీ 2, టీఆర్ఎస్ 1 సారి చొప్పున ఇక్కడ గెలిచాయి. ప్రస్తుత శాసన మండలి ఛైర్మన్ గా ఉన్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఒకసారి టీడీపీ నుంచి మరో రెండు సార్లు (2009, 2014)లో కాంగ్రెస్ నుంచి మొత్తంగా మూడు సార్లు ఎంపీగా విజయం సాధించిన నేతగా రికార్డు నెలకొల్పారు. కాగా, ఈ సారి ఎన్నికల్లో ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి కంచర్ల క్రిష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీ పడుతున్నారు. నల్గొండ ఎంపీ స్థానం కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం కావడంతో తమ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రమిస్తోంది. మూడు పార్టీలు గెలుపు కోసం ప్రయత్నిస్తుండడంతో ఇక్కడ త్రిముఖ పోటీ ఏర్పడింది.నల్గొండ ఎంపీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ తీవ్రంగానే శ్రమిస్తోంది. ఈ స్థానం నుంచి వరసగా గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2019 ఎన్నికల్లోనూ ఆ పార్టీ గెలిచింది. 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టింది. గత ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీగా విజయం సాధించారు. కాగా ఈ సారి పార్టీ సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి పెద్ద కుమారుడు రఘువీర్ రెడ్డికి(ఐ టికెట్ లభించింది. నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ నుంచి జగదీష్ రెడ్డి విజయం సాధించగా, కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నల్గొండ ల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో ఈ అంశం తమకు లాభిస్తుందని, కచ్చితంగా గెలిచి తీరుతామన్న ధీమాలో కాంగ్రెస్ ఉంది. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి పలువురు స్థానిక నాయకులు ఆయా నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ లోకి వలస వెళుతున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో బలంగా తయారయ్యామన్న ధీమాలో ఆ పార్టీ ఉంది.బీజేపీ ఈ ఎన్నికల్లో నల్గొండ సీటును దక్కించుకుంటామన్న ఆశలో ఉంది.

ఆ పార్టీ ముందు నుంచి తమ పార్టీలో ఉన్న నాయకులకు కాకుండా ఎన్నికల ముందే తమ పార్టీ తీర్థం పుచ్చుకున్న, బీఆర్ఎస్ నాయకుడు, హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి టికెట్ ఇచ్చింది. ఈ నియోజకవర్గంలో బీజేపీకి నామమాత్రంగా కూడా పట్టులేకున్నా, కేంద్రంలో ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ అని, మోదీ మూడో సారి ప్రధాని అవుతారని ప్రచారం చేస్తూ.. మోదీ( చరిష్మాతో గట్టెక్కుతామన్న ధీమాలో ఉంది. 2014 ఎన్నికల్లో టీడీపీతో ఉన్న పొత్తులో భాగంగా ఈ సీటులో బీజేపీ పోటీ చేయలేదు. కాగా, 2019లో పోటీ చేసినా ఆ పార్టీకి వచ్చిన మొత్తం ఓట్లు కేవలం 52,709 మాత్రమే. కానీ, ఈ సారి పరిస్థితి మారిందని, మోదీ గాలి మరింతగా వీస్తోందని , కచ్చితంగా గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. ఈ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో బీజేపీ 1991 లో మూడో స్థానంలో, 1996 లో రెండు స్థానంలో, 1998 ఎన్నికల్లో మూడో స్థానంలో, 2004ల ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచింది. 2004 ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 4,23,360 ఓట్లు సాధించింది. తమ ఖాతాలో విజయాలు లేకున్నా బలమైన ఓటు బ్యాంకు ఉందని, ఈ సారి తమ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో విజమన్న గట్టి నమ్మకంలో బీజేపీ నాయకత్వం ఉంది.నల్గొండ లోక్ సభ స్థానంలో గెలిచి తీరాలన్న పట్టుదలతో బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ సీటును ఆ పార్టీ కీలకంగా భావిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి స్థానాల్లో బీఆర్ఎస్ 2014లో భువనగిరిలో విజయం సాధించింది. కానీ, ఆ పార్టీకి నల్గొండ దక్కకుండా పోయింది.

ఈ సారి ఆ పార్టీ నుంచి నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల క్రిష్ణారెడ్డిని పోటీకి పెట్టింది. 2014 ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితం అయిన బీఆర్ఎస్ 2019 ఎన్నికల్లో రెండో స్థానానికి ఎగబాకింది.

ఈ ఎన్నికల్లో విజయంపై ఆశలు పెట్టుకున్నా.. నియోజకవర్గం పరిధిలో ఏడు సెగ్మెంట్లలో కేవలం ఒక్క సూర్యాపేటలో మాత్రమే ఎమ్మెల్యే ఉండడం, అంతే కాకుండా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నుంచి కాంగ్రెస్( కు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుండడం ప్రతికూల అంశాలుగా ఉన్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, వారి పాలనపై ప్రజలకు భ్రమలు తొలిగాయి కాబట్టి ఈ సారి తమ పార్టీ వైపే మొగ్గు చూపుతారని భావిస్తోంది. నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ నుంచి మాజీ సీఎం కేసీఆర్ 24వ తేదీన ప్రచార యాత్ర మొదలు పెట్టనున్నారు.

# 3 వేల మందే గన్ డిపాజిట్...!

హైదరాబాద్, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో భాగంగా గన్ లైసెన్స్ ఉన్న హోల్డర్లు ఆయుధాలను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సందర్భంగా డిపాజిట్ చేయాల్సిన గన్స్ ఇంకా చాలామంది డిపాజిట్ చేయలేదన్నారు పోలీసులు. హైదరాబాదులో మొత్తం 8 వేల మందికి పైగా గన్ లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు కేవలం 3000 మంది మాత్రమే తమ గన్స్?ను డిపాజిట్ చేశారు. గన్స్‌ను డిపాజిట్ చేయని వారిలో ఎక్కువ శాతం సెలబ్రిటీలు, వీఐపీలే ఉన్నట్లు సమాచారం.గత అసెంబ్లీ ఎన్నికల్లో గన్ లైసెన్సులు కలిగిన 4600 మంది ఆయుధాలను డిపాజిట్ చేశారు. అయితే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆ సంఖ్య మరింత తక్కువకు చేరింది. ఇప్పటివరకు కేవలం 3000 మంది మాత్రమే తమ ఆయుధాలను డిపాజిట్ చేశారు. సాధారణంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండే గన్ లైసెన్సుల కోసం కమిషనరేట్ పరిధిలోని అధికారి ఒక నోటిఫికేషన్ జారీ చేస్తారు. గన్ లైసెన్స్ కలిగిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఆయుధాలను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చాలా తక్కువ సంఖ్యలో లైసెన్స్ హోల్డర్లు డిపాజిట్ చేస్తున్నారు. డిపాజిట్ చేయనివారిలో చాలామంది కనీసం పోలీసులకు సమాచారం కూడా ఇవ్వడం లేదు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పోలీసుల నుండి అనుమతి తీసుకొని గన్స్?ను సబ్మిట్ చేయకుండా ఉండవచ్చు.

అయితే దీనికోసం ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. లైసెన్స్ కలిగిన వారు తమకు ప్రాణహాని ఉందని భావిస్తే సంబంధిత ఉన్నతాధికారుల నుండి అనుమతి తీసుకొని గన్?ను తమ దగ్గరే పెట్టుకోవచ్చు. అయితే ఇప్పుడు పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయని చాలామంది కనీసం పోలీసులకు సమాచారం ఇవ్వకుండా.. నిబంధనలకి విరుద్ధంగా తమ దగ్గరే ఆయుధాలను పెట్టుకుంటున్నారు. తెలంగాణలో అత్యధికంగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ గన్ లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. ఒక్క బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 894 గన్ లైసెన్సీలు ఉన్నాయి. మరోవైపు బ్యాంకు సిబ్బంది కూడా గన్స్?ను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అయితే క్యాష్ మేనేజ్మెంట్ సర్వీసులకు దీని నుండి మినహాయింపు ఇచ్చారు పోలీసులు. క్యాష్ తరలింపుకు ఆయుధాలు అవసరం కాబట్టి బ్యాంక్ అధికారుల విజ్ఞప్తి మేరకు వారికి మినహాయింపు ఇచ్చారు. వీరితో పాటు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యులకు సైతం పోలీసులు మినహాయింపు ఇచ్చారు. ఇలాంటి అనుమతులు తీసుకోకుండా ఇంకా ఆయుధాలను డిపాజిట్ చేయని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ప్రాణహాని ఉందని భావిస్తే సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# టెట్ పరీక్షకు 2.34 లక్షల మంది

హైదరాబాద్, ఏప్రిల్ 24: తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2024కు దరఖాస్తు గడువు ఏప్రిల్ 20తో ముగిసిన సంగతి తెలిసిందే. దరఖాస్తు గడువు ముగిసే సమయానికి టెట్ పరీక్షల కోసం 2,83,441 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పేపర్-1కి 99,210 మంది దరఖాస్తు చేసుకోగా.. పేపర్-2కి 1,84,231 మంది దరఖాస్తులు సమర్పించారు. సబ్జెక్టులవారీగా పరిశీలిస్తే.. పేపర్-2లో మ్యాథమెటిక్స్, సైన్స్‌కు 99,974 మంది దరఖాస్తు చేసుకోగా.. సోషల్ స్టడీస్‌కు 86,454 దరఖాస్తులు వచ్చాయి. పేపర్- 1కు ఆదిలాబాద్ జిల్లా నుంచి అత్యధికంగా 7,504 దరఖాస్తులు రాగా.. పేపర్- 2కు సంబంధించి నల్గొండ జిల్లా నుంచి అత్యధికంగా 9,162మంది దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి ఏప్రిల్ 10తో గడువు ముగియాల్సి ఉండగా..

ఏప్రిల్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. ఏప్రిల్ 9 సాయంత్రం నాటికి కేవలం టెట్‌కు 1,93,135 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో ప్రభుత్వం గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గడువు పొడిగించడంతో 10 రోజుల్లో 90 వేల మంది అభ్యర్థులు అదనంగా దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తు గడువుతోపాటు దరఖాస్తుల సవరణ గడువు కూడా ఏప్రిల్ 20తో ముగిసింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు దరఖాస్తులోని వివరాలను సవరించుకునేందుకు అవకాశం కల్పించగా.. పేపర్-1లో 6,626 మంది, పేపర్-2లో 11,428 మంది అభ్యర్థులు వివరాలను సరిచేసుకున్నారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను మే 15 నుంచి అందుబాటులో ఉంచనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను జూన్ 12న విడుదలచేయను న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

పరీక్ష విధానం:

- టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించనున్నారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు.
- పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.

యా ుఖ 2024: 'టెట్' అభ్యర్థులకు షాకిచ్చిన రేవంత్ సర్కార్, ఫీజులు భారీగా పెంపు- సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్యమైన తేదీలు..

- హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: 15.05.2024 నుంచి.
- టెట్-2024 పరీక్ష తేదీలు: 20.05.2024 - 03.06.2024.
- పరీక్ష సమయం: ఉదయం 9 గం. - 11.30 గం. వరకు, మధ్యాహ్నం 2 గం.- సాయంత్రం 4.30 వరకు.
- టెట్-2024 ఫలితాల వెల్లడి: 12.06.2024.

జూన్ 20 వరకు డీఎస్సీ దరఖాస్తుకు అవకాశం..

తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభమైంది. డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించింది. ఇఖ జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే.అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు. పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్ళీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దీంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 2.14 లక్షల మంది వరకు దరఖాస్తులు సమర్పించారు.

# కేంద్రం ఇచ్చిన నిధులపై పుస్తకాన్ని విడుదల చేసిన రఘునందన్ రావు

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులపై రూపొందిన పుస్తకాన్ని హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విడుదల చేసారు. కేంద్రం ఇచ్చిన నిధులకు సంబంధించిన బుక్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పోస్టులో పంపించనున్నట్లు వెల్లడించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, రోడ్లు, ఉపాధి నిధులకు సంబంధించిన వివరాలను పుస్తకంలో పొందుపర్చినట్లు రఘునందన్ రావు. తెలిపారు. రైతు వేదికలకు రూ.10 లక్షల చొప్పున నిధులు, వైకుంఠదామాలకు రూ.11.13 లక్షల చొప్పున, దుబ్బాక స్థానంలోనే ఉపాధి కూలీలకు రూ.230 కోట్ల నిధులు, డంప్ యార్డులకు రూ.2.5 లక్షల చొప్పున అందించినట్లు తెలిపారు. రఘునం దన్ రావు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి వచ్చి ఉత్తర కుమార ప్రగల్భాలు, ఉద్దెర మాటలు మాట్లాడారు. ఒక దొర గడీల నుంచి వచ్చిన వ్యక్తి భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. నా స్వగ్రామం బొప్పాపూర్ గ్రామం. మా అమ్మానాన్న పేరు మీద ఉన్న గడీని రేవంత్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఇంకో 48 గంటల సమయం తీసుకొని రేవంత్ రెడ్డి వస్తారా, మీ ప్రతినిధిగా ఎవరినైనా పంపిస్తారా..?? రఘునందన్ రావు గడీని మీ పేరు మీద రాసిస్తా. మెదక్ జిల్లాకు మోదీ ప్రభుత్వం ఏం చేయలేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. బీఎచ్ఈఎల్ ని ఇందిరమ్మ తీసుకొచ్చిందని చెప్పారు. 1964లో బీఎచ్ఈఎల్, 1970లో బీడీఎల్, 1972లో ఇక్రిసాట్ వస్తే ఇందిరమ్మ 1980లో మెదక్ నుండి గెలిచింది. దుబ్బాకకు ఎమ్మెల్యేగా ఏం చేసావ్, రెండు బస్సులు పట్టుకొని వస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు.. ఏది... రెండు రోజులు గడిచింది. ఇంకా బస్సు రాలేదు...? ప్రధాని మోదీ గారు 2014 నుండి 2024 దాకా మెదక్ పార్లమెంటులో ఏం అభివృద్ధి చేశారని అంటున్న రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. మొన్న మెదక్ లో రేవంత్ రెడ్డి నిల్చొని మాట్లాడిన 765డీ రోడ్డును జాతీయ రహదారి చేసిందే మోదీ. మెదక్ పార్లమెంటు నియోజకవర్గానికి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి పనులను బుక్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి పంపిస్తున్నా. ప్రతీ పథకం కింద వచ్చిన లబ్ధిదారులను, ఇచ్చిన డబ్బులకు లెక్కలతో సహా పంపిస్తున్నా. మెదక్ పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను మొత్తం సీఎం రేవంత్ రెడ్డి కి ఇస్తున్నాం. అవసరమైతే కొడంగల్ నియోజకవర్గానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా లెక్కలతో సహా ఇంకో పుస్తకం పంపిస్తాం. దుబ్బాకలో ఉన్న మా గడీ కోసం రేవంత్ రెడ్డి రావాలని కోరుతున్నా. బస్సు వేసుకొని వస్తా అని రాలేదు. అందుకే నేనే హైదరాబాద్ కి వచ్చిన. రేవంత్ రెడ్డి మిత్రుడు హరీష్ రావు కూడా గమనిస్తున్నారని అనుకుంటున్నానని అన్నారు.సెప్టెంబర్ 17న నిజాం షుగర్ ఫ్యాక్టర్ ని తెరుస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారు. మాజీ సీఎం కేసీఆర్ లాగానే రేవంత్ అధికారంలోకి వచ్చే దాక ఒక మాట, వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడుతున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే షుగర్ ఫ్యాక్టరీ మీద ఎమ్మెల్యేలతో హౌజ్ కమిటీ వేశారు. ప్రభుత్వం ఏం చేయాలనేది నివేదక ఉంది. అగస్టు 15న రుణమాఫీ కాదు, సెప్టెంబర్ 17న షుగర్ ఫ్యాక్టరీ తెరవడు. కేవలం ఓట్ల కోసమే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. దేశంలో మోదీ మతఘర్షణలతో రెచ్చగొడుతున్నారని అంటున్న రేవంత్ రెడ్డి.. ఎన్ని మతఘర్షనలు జరిగాయో చెప్పాలి.గత పది సంవత్సరాల మోదీ పాలనలో దేశం ప్రశాంతంగా ఉంది. కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రిని మార్చాలని హైదరాబాద్ లో మతఘర్షణలు చేశారు. ఇందిరాగాంధీ ఊరూరుకు బ్యాంకులు పెట్టారని జగ్గారెడ్డి అంటున్నారు. కాంగ్రెస్ హయాంలో మండలాల్లోనే సరిగ్గా బ్యాంకులు లేవని అన్నారు. బ్యాంకులను జాతీయీకరణ చేసి 40ఏండ్లు పేదవారు బ్యాంకు మెట్లు ఎక్కకుండ చేసిన ఘనత చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. రూపాయి లేకుండా జన్ ధన్ ఖాతాలు ఇచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిది. ఇప్పటివరకు 30 కోట్ల కొత్త జన్ ధన్ ఖాతాలకు పేద ప్రజలకు ఇచ్చినం. గాంధీభవన్ లో కూసొని జగ్గారెడ్డి, నామినేషన్ల దగ్గరకు వచ్చి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ మాట్లాడినట్లుగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నడు. నరేంద్రమోదీ గారిని పెద్దన్న అని చెప్పుకుని గత ఐదు నెలల్లో రూ.25వేల కోట్ల లోన్లు తెచ్చుకున్నరు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే దేశంలో ముస్లింలకే మొదటి ప్రాధాన్యత ఉంటదని చెప్పారు. దాన్ని మోదీ గారు తెలుగులో చెప్పగానే కాంగ్రెస్ నాయకులు ఉలిక్కిపడుతు న్నారు.

# ఛత్తీస్ ఘడ్ టూ వేములవాడ

కరీంనగర్, ఏప్రిల్ 24: ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో గంజాయి కలకలం సృష్టిస్తుంది. గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. చత్తీస్ గడ్ నుంచి వేములవాడకు అక్రమంగా గంజాయి తరలించే ముఠాకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అరెస్టు అయిన ముఠా వివరాలు వెల్లడించారు. వేములవాడ కు చెందిన వికాస్ కుమార్, అనుపమ్ దాస్, నరేందర్ ఛత్తీస్గఢ్ నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సమూలంగా గంజాయిని నిర్మూలించేందుకు యుద్ధం ప్రకటించాలని కోరారుగంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహజన్ హెచ్చరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేశామని చెప్పారు. గత ఏడాది 79 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే సస్పెక్టెడ్ షీట్ కూడా ఓపెన్ చేశామని ఎస్పీ చెప్పారు. గంజాయి విక్రరయించి ఇదివరకు పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు రహస్యంగా గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయించే వారు ఎక్కడున్నా తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పి కోరారు.

# యువత చరిత్ర తెలుసుకోవాలి

## - పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్: సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది కాబట్టి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యిండని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అందుకే కేసీఆర్, ఆయన కుటుంబం ఎదిగింది. ఇందిరా గాంధీ కుటుంభం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. ఇందిరా గాంధీ చిన్న వయస్సు లోనే స్వాతంత్ర్య పోరాటం లో 6 సంవత్సరాలు జైలు జీవితం గడిపింది. దేశం కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర నరేంద్ర మోడీ, కేసీఆర్ కు ఉందా? కేసీఆర్ ఒక్క రోజుకే గిల గిల కొట్టుకుండు. కాంగ్రెస్ పార్టీ దేశానికి రాష్ట్రానికి ఏమి చేసిందని బీజేపీ నేతలు, బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు. ఇందిరా గాంధీ 16సంవత్సరాలు ప్రధానిగా ఉండి దేశంలో, ఉమ్మడి రాష్ట్రంలో ని దళితులకు ప్రభుత్వ భూములను పంచి పెట్టిందని అన్నారు.

అప్పుడు బ్యాంక్ లు ధనికులు మాత్రమే అందుబాటులో ఉన్నవి. ఇందిరా గాంధీ పేదలను దృష్టిలో ఉంచుకుని బ్యాంక్ లను జాతీయం చేసింది, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట,నివసించడానికి ఇల్లు నినాదంతో ఇందిరమ్మ ఇండ్లు కట్టించింది. ఇందిరా గాంధీ బీహెచ్ఈఎల్ ,ఐడిపిల్, హెచ్ఏఎల్, హెచ్ఎమ్ టి, బిడిఎల్, హెచ్ సిఎల్, డిఆర్డీఎల్,సీఎస్ ఐఆర్,మిధాని,ప్రాగా లాంటి జాతీయ సంస్థలను స్థాపించింది. యువకులు భజరంగ్ దళ్ పాటలకు స్టెప్పులేయడం కాదు చరిత్ర గురించి తెలుసుకోవాలని అన్నారు.

# అదుపు తప్పి ఇంట్లోకి దూసుకుపోయిన బస్సు ప్రయాణికులు సురక్షితం

కోదాడ: సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో అర్ధం రాత్రి అదుపు తప్పిన రెయిన్బో ప్రైవేట్ ట్రావెల్ బస్సు రహదారి పక్కనే ఉన్న పాడుబడిన ఇంట్లోకి దూసుకుపోయింది. హైదరాబాదు నుంచి అమలాపురం వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోకి రాగానే పశువులు అడ్డు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కకు తిప్పడంతో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పాడుబడిన ఇంట్లోకి దూసుకు వెళ్ళింది. ఆ సమయంలో రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొనడంతో కరెంటు వైర్లు తెగిపడి ఒకసారిగా కరెంటు పోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు వారికి ఎవరికి ఏమీ కావటం కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నరు. ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడంతో వారికి ప్రథమ చికిత్స చేయించి అనంతరం వేరే బస్సులో పంపించారు

# గాలి దుమారానికి కుప్పకూలిన వంతెన గడ్డర్స్

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో మానేరు నదిపై నిర్మించిన బ్రిడ్జి గాడార్స్ అర్ధరాత్రి గాలిదుమారానికి కూలిపోయింది. ఓడేడు నుండి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్ళపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు మానేరునది పై 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణంలో కొద్దిరోజులు పనులు కొనసాగా బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్ ఎక్కువ కావడంతో పనులను నిలిపివేశారు. బ్రిడ్జి నాసిరకం పనుల వల్ల కుప్పకూలిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మానేరునది పై నిర్మాణ పనులకు శంకుస్థాపన అయి 9 సంవత్సరాలు కావస్తున్నా అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఇప్పుడు అర్ధరాత్రి ఇలా కూలడంతో బిర్జ నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక రోడ్డుపై ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఆరోపించారు.

# తస్లీమా మహమ్మద్ బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు

మహబూబాబాద్: మహబూబాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గత నెల 22న లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు చిక్కిన సబ్రిజిస్ట్రార్ తస్లీమ మహ్మద్ ఇంట్లో అధికారులు తాజాగా మరోసారి తనిఖీలు నిర్వహించారు. ఆమె ప్రస్తుతం రిమాండ్లో ఉన్నారు. ఆమెపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో.. హనుమకొండ కాకతీయ కాలనీలోని ఆమె ఇంటితో పాటు బంధువులు, స్నేహితుల ఇళ్లలో తనిఖీలు చేసినట్లు అనిశా వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా గుర్తించిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.2.94 కోట్లు, మార్కెట్ విలువ ప్రకారం రూ.10 కోట్లకు పైగా ఉంటుందని వివరించారు.

# 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ ని చాలా ఎంజాయ్ చేశాను. కంటెంట్ అందరూ రిలేట్ అయ్యేలా ప్రామెసింగ్ గా వుంది.

తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని

'ఆ ఒక్కటీ అడక్కు'తో ఈ సమ్మర్ లో ఖచ్చితంగా ప్రేక్షకులని నవ్వించడంతో పాటు మంచి కంటెంట్ చెప్తాను: హీరో అల్లరి నరేష్

నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన అల్లరి నరేష్, మల్లి అంకం, రాజీవ్ చిలక, చిలక ప్రొడక్షన్స్ ఆ ఒక్కటీ అడక్కు హిలేరియస్ ట్రైలర్




కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్‌కి కూడా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను నేచురల్ స్టార్ నాని లాంచ్ చేశారుహీరో అన్ మేరిడ్ అని తెలియజేసేలా హిలేరియస్ ఎపిసోడ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. హీరోకి క్యాస్ట్ ఫీలింగ్ లేకపోయినా 49 సార్లు వివిధ అమ్మాయిలచే రిజెక్ట్ అవుతాడు. మ్యారేజ్ బ్యూరోలు కూడా తనకి తగిన జోడి వెతకడంలో విఫలమౌతాయి. అతను ఫరియా అబ్దుల్లాతో ప్రేమలో పడతాడు. అయితే, రిలేషన్ ని నెక్స్ట్ లెవల్ తీసుకెళ్లడానికి వారికి సమస్య ఉంది.

ఈ తరం యువతకు పెళ్లి పెద్ద సమస్య కావడంతో మల్లి అంకెం ఈ అంశాన్ని ఎంచుకుని వినోదాత్మకంగా చెప్పారు. కామెడీ సీక్వెన్స్‌లలో అల్లరి నరేష్ ఎప్పటిలాగే అదరగొట్టారు. అతని కామిక్ టైమింగ్ ఆకట్టుకున్నారు. ఫరియా అబ్దుల్లాకు కీలక పాత్ర లభించింది. ఆమె పాత్రలో చక్కగా అలరించారు. వెన్నెల కిషోర్, వైవా హర్షల ప్రజెంస్ తగిన వినోదాన్ని అందిస్తుంది.

సూర్య కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది, గోపీ సుందర్ తన స్కోర్‌తో ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌కు సరైన మూడ్‌ని సెట్ చేశాడు. ఈ చిత్రానికి అబ్బూరి రవి డైలాగ్స్ అందిస్తున్నారు. చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్.

టాలీవుడ్ బిగ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి ఈ చిత్రం ఏపీ, తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా వుంది. నరేష్ ఇలాంటి వేడుకలకు రమ్మని సాధారణంగా నన్ను అడగరు. అడిగారంటేనే ఈ సినిమా తన మనసుకు ఎంత దగ్గరైయిందో అర్ధమౌతుంది. 'ఆ ఒక్కటీ అడక్కు'.. నరేష్ నాన్న గారు డైరెక్ట్ చేసిన టైటిల్ వాడటం వలన స్పెషల్ కనెక్షన్ వుందని అనుకుంటున్నాను. నరేష్ అద్భుతమైన నటుడు. తను బ్యాక్ టు బ్యాక్ కామెడీ సినిమాలు చేస్తుంటే వాటికి కొంచెం బ్రేక్ ఇవ్వమని నేనే కోరాను. కానీ ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ బ్రేక్ లో తన కామెడీ మిస్ అయ్యానని అనిపించింది. ఇందులో పెళ్లి కంటెంట్ అందరూ రిలేట్ అయ్యేలా వుంది. అందరూ హాయిగా ఎంజాయ్ చేసే సినిమా అని ట్రైలర్ చూస్తుంటే అర్ధమౌతున్నాను. ట్రైలర్ ని చాలా ఎంజాయ్ చేశాను. మే 3న నరేష్ తో కలసి సినిమాని ఎంజాయ్ చేయడానికి ఎదురుచూస్తున్నాను. 'ఆ ఒక్కటీ అడక్కు'తనని మరో మెట్టు ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను. ఫారియా అందమైన చిరునవ్వు గల నటి. దర్శకుడు మల్లి గారికి ఆల్ ది బెస్ట్. చాలా మంచి టీంతో కలసి ఈ సినిమా చేస్తున్నారు. కంటెంట్ ప్రామెసింగ్ అండ్ ఫ్రెష్ గా వుంది. ఈవీవీ గారి ఆశీర్వాదం కూడా టీం అందరికీ వుంటుంది. తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను' అన్నారు

హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. నాని మా ఫ్యామిలీ మెంబర్ లానే వుంటారు. తను ఈ వేడుకకు రావడం చాలా అనందంగా వుంది.'ఆ ఒక్కటీ అడక్కు' టీం ఎఫర్ట్. రవి గారి మాటలు మల్లి గారి డైరెక్షన్, సూర్య గారి కెమరా వర్క్, చోటా గారి ఎడిటింగ్, నిర్మాత రాజీవ్ గారు..

అందరం కలసి కష్టపడి ఇష్టపడి అద్భుతంగా చేసిన సినిమా ఇది. చాలా ఏళ్ళ తర్వాత మళ్ళీ కామెడీ మూవీతో వస్తున్నాను. ఖచ్చితంగా ఈ సమ్మర్ లో మిమ్మల్ని బాగా నవ్విస్తాను. ఇందులో నవ్విస్తూ మంచి కంటెంట్ కూడా చెప్తాను. తప్పకుండా ఈ సినిమా మే3న చూడండి' అని కోరారు.

హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ.. 'ఆ ఒక్కటీ అడక్కు' బ్యూటీఫుల్ స్టొరీ, కాన్సెప్ట్. ఈ సినిమాలో నా పాత్ర పేరు సిద్ధి. మీరంతా చిట్టి చిట్టి అని పిలుస్తారు. సిద్ధి అని పిలిచినా బావుటుంది.( నవ్వుతూ). నిర్మాత రాజీవ్ గారికి ధన్యవాదాలు. దర్శకుడు మల్లి గారు, టీం అందరి సపోర్ట్ కి ధన్యవాదాలు. అందరూ ఇష్టపడే సినిమా ఇది. తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది. నాని గారు సపోర్ట్ చేయడానికి రావడం చాలా స్ఫూర్తిని ఇచ్చింది' అన్నారు.

నిర్మాత రాజీవ్ చిలక మాట్లాడుతూ.. నాని గారికి ధన్యవాదాలు. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. దర్శకుడు మల్లి చాలా చక్కగా తెరకెక్కించారు. తొలి సినిమా నిర్మాతలమైన మాతో సినిమా చేసినందుకు అల్లరి నరేష్ గారికి ధన్యవాదాలు. నరేష్ గారితో వర్క్ చేయడం మంచి అనుభవం. ఫారియాకు మిగతా చిత్ర యూనిట్ సభ్యులందరికీ ధన్యవాదాలు' తెలిపారు.

రచయిత అబ్బూరి రవి మాట్లాడుతూ.. ఈ సినిమా చాలా సందడిగా గోలగా గా ఉంటుంది. వినోదంతో పాటు చివర్లో అందరికీ ఉపయోగపడే మాట వుంటుంది. అందరికోసం తీసిన సినిమా ఇది. తప్పకుండా అందరికీ నచ్చుతుంది' అన్నారు.

తారాగణం: అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా, వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు


# సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ చేతుల మీదగా 'పడమటి కొండల్లో' ఫస్ట్ లుక్ విడుదల:



సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'ఎక్స్' వేదికగా 'పడమటి కొండల్లో' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. శ్రీదేవి క్రియేషన్స్ బ్యానర్ పై విన్విత ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ ద్వారా జయకృష్ణ దురుగడ్డ నిర్మాతగా ఈ 'పడమటి కొండల్లో' చిత్ర నిర్మాణం జరిగింది. ఈ సినిమాకి దర్శకత్వం వహించిన నరేష్ పెంట, సంగీతాన్ని కూడా అందించారు. అనురోప్ కటారి హీరో గా నటిస్తున్న ఈ 'పడమటి కొండల్లో' పోస్టర్ లో తన లుక్, గెటప్ చాలా గంభీరంగా ఉన్నాయి, హీరో రౌద్ర రస హావభావాలతో రక్తం అంటిన కత్తి పట్టుకుని నడుస్తున్న పోస్ అది, పెద్ద విధ్వంసం జరిగిన ప్రదేశంలో, సినిమాలో ఫైట్ సీన్ లో లుక్ లా ఉంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ "పడమటి కొండల్లో" సినిమాతో సరి కొత్త ఎక్స్పీరియన్స్ ని ప్రేక్షకులు పొందుతారని, ఈ చిత్రానికి ఒక మార్క్ ఉంటుంది అని, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కొనసాగే ఈ చిత్రంలో వుండే ప్రేమకథ ఎంతో ఆసక్తికరంగా వుంటుందని, సినిమా మొత్తం ఒక డిఫరెంట్ అండ్ విజువల్ ఫీస్ట్‌లా వుండేలా ప్రదేశంలో చిత్రీకరణ జరుపుతామని, భవిష్యత్తులో మరిన్ని అప్డేట్స్ తో ప్రేక్షకుల ముందుకు వస్తామని తెలిపారు.

తారాగణం: అనురుప్ప కటారి యశస్వి శ్రీనివాస్ శ్రావ్య రెడ్డి

# హనుమాన్ జయంతి సందర్భంగా విజనరీ ప్రశాంత్ వర్మ ఎపిక్ అడ్వెంచర్ 'జై హనుమాన్' నుంచి బ్రాండ్ న్యూ పోస్టర్ విడుదల-




పాన్ ఇండియా సంచలనం 'హను-మాన్' తర్వాత విజనరీ ప్రశాంత్ వర్మ దేశవ్యాప్తంగా సుపరిచితమయ్యారు. క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (ఖఎఅజ) నుండి మరో ఎపిక్ అడ్వెంచర్‌ను మన ముందుకు తీసుకువస్తున్నారు. 'జై హనుమాన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రం హను-మాన్‌కి సీక్వెల్. ఇది ప్రీక్వెల్ ముగింపులో అనౌన్స్ చేశారు. స్క్రిప్ట్ ఇప్పటికే లాక్ చేశారు. సినిమా పెద్ద కాన్వాస్‌పై రూపొందనుంది. ఈ చిత్రంలో ప్రముఖ తారాగణం, సాంకేతిక నిపుణులు భాగం కానున్నారు.

అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం రోజున సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులను ప్రారంభించిన దర్శకుడు హనుమాన్ జయంతి సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో లార్డ్ హనుమాన్ కొండపై చేతిలో గదతో నిలబడి ఉన్నారు. హనుమ ను సమీపించే డ్రాగన్ అగ్నిని పీల్చుకుంటుంది. డ్రాగన్‌లను తొలిసారిగా ఇండియన్ స్క్రీన్‌పైకి తీసుకొస్తున్నారు ప్రశాంత్ వర్మ. టాప్-ఎండ్ ఎఈచీ , ఇతర సాంకేతికతలతో మనం ఎలాంటి అనుభవాన్ని పొందబోతున్నామో పోస్టర్ హింట్స్ ఇస్తోంది. జై హనుమాన్ సినిమా ఎఓంచీ 3ఆ లో విడుదల కానుంది. ఈ మాగ్నమ్ ఓపస్ ఇతర వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. ఈరోజు, టీమ్ హను-మాన్100 రోజుల ఈవెంట్‌ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటుంది.

# మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలుగు చిత్ర పరిశ్రమ సమక్షంలో ఘనంగా డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్

దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి అయిన మే 4వ తేదీని డైరెక్టర్స్ డే ఈవెంట్ ఘనంగా నిర్వహించబోతున్నట్లు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే ఈవెంట్ ను గ్రాండ్ గా జరపనున్నారు. ఈ ఈవెంట్ వివరాలను సోమవారం సాయంత్రం నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్, డైరెక్టర్స్ డే ఈవెంట్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుల సంఘం సంక్షేమ నిధికి రెబెల్ స్టార్ ప్రభాస్ 35 లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో



తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ - మే 4న దర్శకరత్న దాసరి నారాయణరావు గారి జయంతి సందర్భంగా తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్స్ డేను ఘనంగా నిర్వహించబోతున్నాం. మదర్స్ డే, ఫాదర్స్ డే ఉన్నట్లే డైరెక్టర్స్ డే కూడా అంతే పేరు తెచ్చుకోవాలి. తెలుగు డైరెక్టర్స్ అసోసియేషన్ కు మొత్తం దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమల్లో మంచి పేరుంది. ఇప్పటిదాకా మనం డైరెక్టర్స్ డేను ఇండోర్ లో చిన్నగా చేసుకున్నాం. ఈసారి ఎల్బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించుకో బోతున్నాం. హరీశ్ శంకర్, మారుతి, అనిల్ రావిపూడి వంటి దర్శకులు బిజీగా ఉన్నా మన అసోసియేషన్ కార్యక్రమంలో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేస్తున్నారు. అసోసియేషన్ మన కుటుంబం అని ప్రతి ఒక్కరు భావించడం వల్లే ఈ ఈవెంట్ కోసం అందరం కష్టపడుతున్నాం. డైరెక్టర్స్ డే వేడుకల్లో చిత్ర పరిశ్రమ నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సాయి రాజేశ్ మాట్లాడుతూ - డైరెక్టర్స్ డేను ఇప్పటిదాకా మామూలుగా నిర్వహిస్తూ వచ్చాం కానీ ఈసారి డైరెక్టర్స్ అసోసియేషన్ కు కొత్త కమిటీ వచ్చాక చాలా గ్రాండ్ గా నిర్వహించాలని ప్లాన్ చేశాం. మే 4న ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే ఈవెంట్ ఘనంగా నిర్వహించబోతున్నాం. మన స్టార్స్, దర్శకుల సంఘం కుటుంబ సభ్యులతో పాటు వేలాది మంది ప్రేక్షకుల సమక్షంలో ఈ ఈవెంట్ చేస్తున్నాం. ఇందుకు మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం. అన్నారు.

దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ - మన డైరెక్టర్స్ అసోసియేషన్ లో గతంలోకి ఇప్పటికి తేడా కనిపిస్తోంది. నాలుగు గోడల మధ్యలో మనం ఇన్నాళ్లూ డైరెక్టర్స్ డే జరుపుకున్నాం. ఇప్పుడు ఘనంగా ఎల్బీ స్డేడియంలో చేసుకోబోతున్నాం. ఈ వేడుకలతో మన దర్శకుల సంఘం గొప్పదనాన్ని దేశమంతా చాటి చెప్పాలి. అన్నారు.

దర్శకుడు రాంప్రసాద్ మాట్లాడుతూ - డైరెక్టర్స్ డే నిర్వహణ అనేది మన అసోసియేషన్ తరపున ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి దర్శకుల సంఘం సత్తా చాటేలా డైరెక్టర్స్ డే వేడుకలు ఉండబోతున్నాయి. 24 విభాగాల నుంచి అందరం ఈ కార్యక్రమంలో పాల్గొంటాం. ఈ వేడుకల్ని విజయంవంతం చేయబోతున్నాం. అన్నారు.

దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ - దర్శకుల సంఘంలో ప్రతి కమిటీ ఈ సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ అభివృద్ధి కోసం పాటుపడుతూ వస్తోంది. ఈసారి ఉన్న కమిటీ మరింతగా దాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈసారి డైరెక్టర్స్ డే ఈవెంట్ ను ఘనంగా నిర్వహిస్తున్న ఈ కమిటీ సభ్యులందరికీ హ్యాట్సాఫ్ చెబుతున్నా. అన్నారు.

డైరెక్టర్ సముద్ర మాట్లాడుతూ - తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తరుపున డైరెక్టర్స్ డే వేడుకల్ని ఈసారి ఘనంగా నిర్వహించబోతున్న మన అసోసియేషన్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నా. ఈ వేడుకలతో మన అసోసియేషన్ గురించి ప్రపంచవ్యాప్తంగా తెలియాలి. అన్నారు.

దర్శకుడు అనుదీప్ కేవి మాట్లాడుతూ - మే 4న జరిగే డైరెక్టర్స్ డే వేడుకల్ని మన తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తరుపున డైరెక్టర్స్ డే ఘనంగా నిర్వహిస్తున్నాం. మన దర్శకులు రకరకాల స్కిట్స్, డ్యాన్సెస్ తో మిమ్మల్ని అలరిస్తారు. మీరంతా ఈ కార్యక్రమానికి వచ్చి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాం. అన్నారు.

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వశిష్ట మాట్లాడుతూ - ఈసారి డైరెక్టర్స్ డే ఈవెంట్ గ్రాండ్ గా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముగ్గురు డెబ్యూ డైరెక్టర్స్ కు ఒక్కొక్కరికి లక్ష రూపాలయ చొప్పున ప్రోత్సాహకం అందిస్తాం. కొత్త దర్శకులకు ఎంకరేజింగ్ గా ఉండేలా ఈ ప్రైజ్ మనీ ఇస్తున్నాం. డైరెక్టర్స్ డేను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

దర్శకుడు ఎన్ శంకర్ మాట్లాడుతూ - మన దర్శకుల సంఘానికి ఉన్న ఖ్యాతి మరే ఇండస్ట్రీకి లేదు. అత్యధిక సినిమాలను రూపొందించిన దర్శకుడిగా మన దర్శకరత్న దాసరి గారు గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించారు. ఆయన జయంతి అయిన మే 4న మనం డైరెక్టర్స్ డే జరుపుకుంటున్నాం. ఈసారి వేడుకల్ని ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉంది. చిత్ర పరిశ్రమలో అవసరంలో ఉన్న ఎంతోమందికి ఈ డైరెక్టర్స్ అసోసియేషన్ అండగా నిలబడుతుందని ఆశిస్తున్నా. అన్నారు. దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ - మన ఆలోచనల్ని లక్షలాది మందికి చేరువేసే దర్శకులలో ఒకరిగా ఉన్నందుకు గర్వపడుతుంటాను. డైరెక్టర్స్ డే ఈవెంట్ కల్చరల్ కమిటీలో ఉన్నాను. మన స్టార్ హీరోలను చాలా మందిని పర్సనల్ గా వెళ్లి కలిశారు మన సంఘ సభ్యులు. వారందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. మెగాస్టార్ చిరంజీవి గారు, మోహన్ బాబు గారు, ప్రభాస్ గారు, శ్రీకాంత్ గారు, విజయ్ దేవరకొండ, రామ్ పోతినేని, కళ్యాణ్ రామ్, నాని, సాయి ధరమ్ తేజ్, అల్లరి నరేష్..ఇలా హీరోలంతా వస్తున్నారు. మిగతా స్టార్స్ ను కూడా కలుస్తాం. మనకు బ్లాక్ బస్టర్స్ తీయడం కొత్త కాదు, మే4న జరగబోయే ఈవెంట్ ను కూడా బ్లాక్ బస్టర్ చేద్దాం. అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ - డైరెక్టర్స్ డే ఈవెంట్ ను ఈసారి ఘనంగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉంది. నేను ఈ ప్రెస్ మీట్ కు వస్తున్న టైమ్ లో ప్రభాస్ గారు కాల్ చేసి 35 లక్షల రూపాయలు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ కు విరాళంగా ఇమ్మని చెప్పారు. ఆయనకు మనందరి తరుపున కృతజ్ఞతలు చెబుతున్నా. మన అసోసియేషన్ ఇంకా బలంగా ముందుకు వెళ్తుందనే నమ్మకం కలుగుతోంది. అన్నారు. రచయిత, దర్శకుడు వి.విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ - నాకూ మీ అందరితో కలిసి ఆ వేదిక మీద కూర్చోవాలని ఉంది. నేను దర్శకుడిగా హిట్ సినిమా చేసిన తర్వాత కూర్చుంటాను. మీ అందరిలో ఎంతో ప్రతిభ ఉంది. డైరెక్టర్ అంటే కెప్టెన్ ఆఫ్ ది షిప్ అంటారు. ఆ ఘనతను మీరంతా తీసుకురావాలని కోరుకుంటున్నా. ఆల్ ది బెస్ట్. అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ను విజయేంద్రప్రసాద్, హరీశ్ శంకర్ లాంఛ్ చేయగా, డైరెక్టర్స్ డే లోగోను దర్శకుడు రేలంగి నరసింహారావు ఆవిష్కరించారు.

# 'ధమాకా' దర్శకుడితో కొత్త చిత్రం ప్రారంభించిన సందీప్ కిషన్

'ఊరిపేరు భైరవకోన' చిత్రంతో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్నారు హీరో సందీప్‌కిషన్. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో 'వైబ్' అనే సినిమా చేస్తున్న సందీప్ తాజాగా మరో సినిమాను పట్టాలెక్కించాడు. గతేడాది 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు దర్శకత్వంలో సందీప్‌కిషన్ 30వ సినిమాను ప్రారంభించాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**